www.asthram.com
RNI : TGTEL/25/A1872
సామాన్యుడి
# అస్త్రం
తెలుగు దినపత్రిక
ఆదివారం 17
ఆగస్టు 2025
హైదరాబాద్
సంపుటి : 1 సంచిక : 8 పేజీలు : 08 వెల:2/-

## మీరు బీఎస్ఎన్ఎల్ సిమ్ తీసుకుంటున్నారా? ముందు ఇవి తెలుసుకోండి!

టారిఫ్ పెంపు తర్వాత చాలా మంది కస్టమర్లు BSNLకి మారారు. కంపెనీ కూడా దీనిని పరిగణనలోకి తీసుకుంటుంది. మరిన్ని సేవలను ప్రవేశపెడుతోంది. బీఎస్ఎన్ఎల్ ఇప్పుడు తన వినియోగదారులకు 4%+% సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఇప్పుడు 5జీ సేవలపై పని చేస్తోంది. సేవలను పర్యవేక్షించడానికి ప్రభుత్వం పనితీరు మానిటరింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేసిందని కేంద్ర సమాచార, కమ్యూనికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా గతంలోనే తెలిపారు. అయితే మీరు బీఎస్ఎన్ఎల్‌కి మారుతున్నట్లయితే ఏయే ప్రాంతంలో నెట్‌వర్క్ మెరుగ్గా ఉందో తెలుసుకోవడం చాలా ముఖ్యం. మీ ప్రాంతంలో బీఎస్ఎన్ఎల్ టవర్ ఉందా లేదా అనేది ముందు తెలుసుకోవాలి. సెల్‌ఫోన్ హ్యాండ్‌సెట్‌లో ఇతర ఫోన్‌ల నుండి సిగ్నల్‌లను పంపడానికి, స్వీకరించడానికి రేడియో ట్రాన్స్‌మిటర్, రిసీవర్ ఉంటాయి. ఈ సిగ్నల్‌లు తక్కువ శక్తితో ఉంటాయి. అలాగే తక్కువ దూరం మాత్రమే ప్రయాణించగలవు, సెల్ ఫోన్‌లు సమీప బేస్ స్టేషన్‌తో కమ్యూనికేట్ చేయడానికి వీలు కల్పిస్తాయి. దీనిని "సెల్" అని కూడా పిలుస్తారు. బేస్ స్టేషన్ బహుళ సెల్ ఫోన్‌ల నుండి సిగ్నల్‌లను రూట్ చేస్తుంది.




# ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసమే పని చేస్తా

ఎవరో నచ్చలేదని ఈ అధికారాన్ని దుర్వినియోగం చేస్తే మూర్ఖత్వమే

కృష్ణ భగవానుడి ఆశీస్సుల కారణంగానే ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్నా

ఎవరినీ శత్రువుగా చూసే ఉద్దేశం లేదన్న రేవంత్ రెడ్డి

హైదరాబాద్

తెలంగాణ అభివృద్ధి కోసం పాటుపడకుండా, వ్యక్తిగత కారణాలతో ఎవరో నచ్చలేదని అధికారాన్ని దుర్వినియోగం చేస్తే అంతకంటే మూర్ఖత్వం ఉండదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. టీజీ జెన్కో ఆడిటోరియంలో వాక్కులమ్మ ప్రచురణ సంస్థ ద్వారా వెలువడిన "హసిత బాష్పాలు" (కావ్య రూపం) పుస్తకాన్ని ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. శ్రీకృష్ణ భగవానుని ఆశీస్సుల వల్లే ప్రజల సమస్యలను పరిష్కరించే అవకాశం తనకు లభించిందని ఆయన అన్నారు. తెలంగాణను ప్రపంచంలోనే గొప్ప అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఒక సాధారణ మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన తాను, నాలుగు కోట్ల ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన అన్నారు. ఎవరిపైనా వ్యక్తిగత కక్షతో అధికారాన్ని దుర్వినియోగం చేయబోనని, ఎవరినీ శత్రువుగా చూడనని ఆయన తేల్చి చెప్పారు. తాను కర్మ సిద్ధాంతాన్ని నమ్ముతానని అన్నారు. 2006లో జెడ్పీటీసీ సభ్యుడిగా తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించి, అంచెలంచెలుగా ఎదిగి ముఖ్యమంత్రి స్థాయికి చేరుకున్నానని ఆయన గుర్తు చేశారు. గతంలో ఎటువంటి మంత్రి పదవి చేపట్టకుండానే నేరుగా ముఖ్యమంత్రిగా ఎన్నికయ్యానంటే, భగవంతుడు తనపై ఏదో గురుతర బాధ్యతను ఉంచాడని విశ్వసిస్తున్నానని ఆయన అన్నారు. అంబేద్కర్ చెప్పినట్లుగా, అభివృద్ధి అంటే కేవలం అద్దాల మేడలు, రంగుల గోడలు కాదని, పేదవాడు ఆత్మగౌరవంతో జీవించడమని - మిగతా3లో

## అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

- లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి
- చెరువులు, రిజర్వాయర్లు, కుంటల దగ్గర ఇసుక బస్తాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలి




## ఎన్నికల సంఘం ప్రెస్ మీట్

- రాహుల్‌గాంధీ ఆరోపణలకు సమాధానం ఇచ్చే ఛాన్స్..!
- ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు నేషనల్ మీడియా సెంటర్‌లో ప్రెస్‌మీట్
- అదేవిధంగా తాజా రాజకీయ పరిణామాలపై కూడా ఈసీ బ్రీఫింగ్ ఇవ్వనుంది



## బిహార్‌లో స్పెషల్ ఇంటెన్స్ రివిజన్..

- రాహుల్ గాంధీ ఓటు అధికార్ యాత్ర..!
- రాహుల్ 16 రోజుల పాటు 24 జిల్లాల్లోని 118 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పర్యటన
- రూ.1,300 కిలోమీటర్ల పొడవైన 16 రోజుల ప్రయాణం బీహార్‌లోని దాదాపు 25 జిల్లాల గుండా సాగనున్నది.

## పోలవరం కాఫర్ డ్యామ్ రెండోసారి కొట్టుకుపోయినా ఎన్డీఎస్ఏకు కనిపించడం లేదా?



- కాళేశ్వరంలోని మేడిగడ్డలో రెండు పిల్లర్లకు పగుళ్లు వస్తే కూలేశ్వరం అని కారుకూతలు కూసిన కాంగ్రెస్, బీజేపీ నేతలకు "పోలవరంను.. కూలవరం" అనే దమ్ము ధైర్యం ఉందా..?
- తెలంగాణకు వరప్రదాయిని అయిన కాళేశ్వరం ప్రాజెక్టుకు ఒక నీతి.. పోలవరం ప్రాజెక్టుకు మరో నీతా..?

హైదరాబాద్

జాతీయ హోదా ఇచ్చి మరీ.. సాక్షాత్తూ ఎన్డీఏ ప్రభుత్వం నిర్మిస్తున్న పోలవరం కాఫర్ డ్యామ్, రెండో సారి కొట్టుకుపోయినా ఎన్డీఎస్ఏకు కనిపించడం లేదా..? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. కాళేశ్వరంలోని మేడిగడ్డలో రెండు పిల్లర్లకు పగుళ్లు వస్తే కూలేశ్వరం అని కారుకూతలు కూసిన కాంగ్రెస్, బీజేపీ నేతలకు "పోలవరంను.. కూలవరం" అనే దమ్ము ధైర్యం ఉందా..? అని అడిగారు. - మిగతా3లో

## ట్రంప్- పుతిన్ ప్రయత్నాలు భేష్..

- 'అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రష్యా అధినేత పుతిన్ ల మధ్య అలాస్కాలో జరిగిన సమావేశాన్ని స్వాగతిస్తున్నాం
- శాంతి సాధన దిశగా వారి ప్రయత్నాలు ఎంతో ప్రశంసనీయం
- ఈ భేటీలో సాధించిన పురోగతిని అభినందిస్తున్నాం



## వాజపేయి నాయకత్వంలో ప్రపంచంలో అగ్రస్థానంలో నిలిచిన భారత్

- బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు
- వాజపేయి ఒకసారి 13 రోజులు.. మరోసారి 13 నెలలు,
- తర్వాత నాలుగున్నర సంవత్సరాలు ప్రధానమంత్రిగా పనిచేశారు
- ఆయన నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలో అగ్రస్థానంలో నిలిచింది



## రాజగోపాల్‌రెడ్డి వ్యవహారం 'క్రమశిక్షణ కమిటీ చూసుకుంటుంది'

- మార్వాడీలు మనలో ఒకరు.. వారిని వెళ్లగొట్టే హక్కు ఎవరికీ లేదన్న టీపీసీసీ చీఫ్
- బీసీ రిజర్వేషన్ల విషయంలో వెనక్కి తగ్గేది లేదన్న మహేశ్ కుమార్ గౌడ్
- రాజగోపాల్ రెడ్డి ఏ ఉద్దేశంతో మాట్లాడారో తెలుసుకుంటామని వెల్లడి

# భారత గగనతలానికి సుదర్శన చక్రం

ఇక శత్రువుల ఆటలు సాగవు!

ప్రధాని మోదీ ప్రకటించిన 'మిషన్ సుదర్శన్ చక్ర'

దేశానికి బహుళస్థాయి గగనతల రక్షణ కవచం

2035 నాటికి దేశంలోని అన్ని కీలక ప్రాంతాలకు భద్రత

రక్షణతో పాటు శత్రువుపై ప్రతిదాడి చేయగల సామర్థ్యం

స్వదేశీ క్షిపణులతో వ్యవస్థను బలోపేతం చేయనున్న డీఆర్‌డీఓ

ఇటీవల పాక్ విమానాలను కూల్చేసిన %ూ%-400 వ్యవస్థ



హైదరాబాద్

భారత రక్షణ వ్యవస్థలో సరికొత్త అధ్యాయానికి తెరలేచింది. దేశ గగనతలాన్ని శత్రు దుర్భేద్యంగా మార్చేందుకు ఉద్దేశించిన ప్రతిష్ఠాత్మక 'మిషన్ సుదర్శన చక్ర'ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ మిషన్ కింద దేశవ్యాప్తంగా బహుళ-స్థాయి గగనతల, క్షిపణి రక్షణ - మిగతా3లో



## 20 నెలలు.. 20వేల కోట్లు

ప్రతిపక్షంలో ఉన్న పార్టీ అప్పులు చేస్తున్నారని గగ్గోలు

మనదేశంలో ప్రతి రాష్ట్రంలో అధికార ప్రతిపక్షాల మధ్య నిత్యం ఇలాంటి గోల జరుగుతూనే ఉంటుంది.

అప్పుల వల్ల తెలంగాణ రాష్ట్రం ఆగమవుతుందనే పిలాసఫీ ఆయన నోటి వెంట నుంచి వస్తోంది

# భారత గగనతలానికి ‘సుదర్శన చక్రం’

-మొదటిపేజీ తరువాయి

వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు. 2035 నాటికి దేశంలోని ప్రతి పౌరుడికి, కీలకమైన మౌలిక సదుపాయాలకు సంపూర్ణ రక్షణ కల్పించడమే ఈ బృహత్తర కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం. పాకిస్థాన్‌తో సరిహద్దుల్లో ఉద్రిక్తతలు చోటుచేసుకున్న మూడు నెలల తర్వాత ఈ కీలక ప్రకటన రావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ, “ప్రతి పౌరుడికీ రక్షణ లభించాలి. శత్రువు ఏ సాంకేతికతతో దాడి చేసినా, దాన్ని అధిగమించే టెక్నాలజీ మన దగ్గర ఉండాలి” అని స్పష్టం చేశారు. మహాభారతంలో శ్రీకృష్ణుడు ఉపయోగించిన సుదర్శన చక్రంలా, ఈ వ్యవస్థ కూడా శత్రు లక్ష్యాలను అత్యంత కచ్చితత్వంతో ఛేదించగలదని ఆయన అన్నారు.

**అసలేంటి ‘సుదర్శన చక్రం’?**

‘మిషన్ సుదర్శన చక్రం’ అనేది కేవలం ఒక ఆయుధం కాదు. ఇదొక సమీకృత, అత్యాధునిక రక్షణ కవచం. ఇందులో భాగంగా అంతరిక్ష ఆధారిత వ్యవస్థలు, శక్తిమంతమైన రాడార్లు, అత్యాధునిక సెన్సార్లు, కమాండ్ అండ్ కంట్రోల్ కేంద్రాలు, భూమి, సముద్రం నుంచి ప్రయోగించగల ఇంటర్‌సెప్టర్ క్షిపణుల నెట్‌వర్క్‌ను దేశవ్యాప్తంగా నిర్మిస్తారు. రైల్వే స్టేషన్లు, ఆసుపత్రులు, మతపరమైన కేంద్రాలు, ఇతర కీలక పౌర, సైనిక స్థావరాలను శత్రువుల క్షిపణులు, డ్రోన్లు, యుద్ధ విమానాల దాడుల నుంచి కాపాడటమే దీని ప్రధాన ఉద్దేశం. ఈ వ్యవస్థ ద్వారా ముప్పును ముందుగానే పసిగట్టి, గగనతలంలోనే దానిని నిర్వీర్యం చేస్తారు.

**రక్షణతో పాటు ప్రతిదాడి సామర్థ్యం**

ఈ మిషన్ కేవలం రక్షణకే పరిమితం కాదు, శత్రువుపై బహుళ రెట్ల శక్తితో ప్రతిదాడి చేసే సామర్థ్యాన్ని కూడా కలిగి ఉంటుంది. ఇందులో భాగంగా భారత అమ్ములపొదిలోకి కొత్త తరం క్షిపణులను చేర్చనున్నారు. 500 కిలోమీటర్ల పరిధి కలిగిన ‘ప్రళయ్’ క్వాసీ-బాలిస్టిక్ క్షిపణి, 1,000 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించగల సబ్‌సోనిక్ లాంగ్-రేంజ్ క్రూయిజ్ క్షిపణి వంటివి ఈ వ్యవస్థలో భాగం కానున్నాయి. అంతేకాకుండా, ఇప్పటికే భారత త్రివిధ దళాలకు వెన్నెముకగా ఉన్న బ్రహ్మోస్ సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణి పరిధిని 450 కిలోమీటర్ల నుంచి 800 కిలోమీటర్లకు పెంచే ప్రక్రియ కూడా కొనసాగుతోంది.

**ఇప్పటికే నిరూపితమైన పటిష్ట వ్యవస్థ**

భారత్ ఇప్పటికే తన గగనతల రక్షణ సామర్థ్యాన్ని పలుమార్లు నిరూపించుకుంది. ఇటీవల భారత వాయుసేన చీఫ్ ఎ.పి. సింగ్ వెల్లడించిన దాని ప్రకారం, రష్యా నుంచి కొనుగోలు చేసిన %ూ%-400 గగనతల రక్షణ వ్యవస్థ... పాకిస్థాన్‌కు చెందిన ఐదు యుద్ధ విమానాలను, ఒక భారీ నిఘా విమానాన్ని ఏకంగా 300 కిలోమీటర్ల దూరంలోనే గుర్తించి కూల్చివేసింది. అలాగే, మే 7-10 తేదీల్లో జరిగిన ‘ఆపరేషన్ సిందూర్’ సమయంలో టర్కీ డ్రోన్లు, చైనా క్షిపణుల దాడులను భారత రక్షణ వ్యవస్థలు విజయవంతంగా తిప్పికొట్టాయి. ఈ అనుభవాల పునాదిపై ‘సుదర్శన చక్రం’ను మరింత పటిష్ఠంగా నిర్మించనున్నారు.

**భవిష్యత్ ప్రణాళికలు**

ఈ మిషన్‌లో భాగంగా డీఆర్‌డీఓ ఆధ్వర్యంలో పలు కీలక ప్రాజెక్టులు రూపుదిద్దుకుంటున్నాయి. ‘ప్రాజెక్ట్ కుశ’ పేరుతో స్వదేశీ లాంగ్-రేంజ్ సర్ఫేస్-టు-ఎయిర్ మిస్సైల్ (%ూ=-ూూవీ%) వ్యవస్థను అభివృద్ధి చేస్తున్నారు. ఇది 150 కి.మీ., 250 కి.మీ., 350 కి.మీ. దూరంలోని శత్రు లక్ష్యాలను అడ్డుకోగలదు. దీని మొదటి దశ 2028-29 నాటికి అందుబాటులోకి వస్తుందని అధికారులు తెలిపారు. దీనితో పాటు, 2,000 కిలోమీటర్ల దూరంలోని బాలిస్టిక్ క్షిపణులను వాతావరణం లోపల, వెలుపల ధ్వంసం చేయగల రెండంచెల బాలిస్టిక్ క్షిపణి రక్షణ వ్యవస్థ మొదటి దశకు త్వరలో ఆమోదం లభించనుంది. గత ఏడాది 5,000 కిలోమీటర్ల పరిధి గల అణు క్షిపణులను సైతం ఎదుర్కోగల రెండో దశ బీఎండీ పరీక్ష విజయవంతమైంది. ఈ ప్రాజెక్టులన్నీ పూర్తయితే, భారత గగనతలం అక్షరాలా అభేద్యంగా మారుతుంది.



# వాజపేయి నాయకత్వంలో ప్రపంచంలో అగ్రస్థానంలో నిలిచిన భారత్

**హైదరాబాద్** : అటల్ బిహారీ వాజపేయి పుణ్యతిథి సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు వాజపేయి గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వాజ్ పేయి విశిష్ట సేవలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. కాసం వెంకటేశ్వర్లు , రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల రామచంద్రా రెడ్డి , రాష్ట్ర కార్యదర్శులు డా. ఎస్. ప్రకాష్ రెడ్డి , మాధవి , సీనియర్ నాయకుడు మర్రి శశిధర్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు మాట్లాడుతూ అటల్ బిహారీ వాజపేయి ఒకసారి 13 రోజులు, మరోసారి 13 నెలలు, తర్వాత నాలుగున్నర సంవత్సరాలు ప్రధానమంత్రిగా పనిచేశారు. ఆయన నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలో అగ్రస్థానంలో నిలిచింది. ఆర్థికంగా కూడా దేశాన్ని ముందుకు తీసుకెళ్లడంలో ఆయన పాలన ఒక నిదర్శనం.గ్రామీణ సడక్ యోజన, ప్రధానమంత్రి స్వర్ణ చతుర్భుజ ప్రాజెక్ట్ ద్వారా జాతీయ రహదారులు, ఎయిర్‌పోర్టులు వంటి అనేక మౌలిక వసతుల నిర్మాణాలు జరిగాయి.పోఖ్రాన్ అణు పరీక్షలు నిర్వహించిన సమయంలో ప్రపంచంలోని అనేక దేశాలు భారత్‌పై ఆంక్షలు విధించాయి. అయినప్పటికీ వాజపేయి గారి నాయకత్వంలో ఏమాత్రం వెనుకడుగు వేయకుండా దేశాన్ని ఆర్థికంగా ముందుకు నడిపించారు.వాజపేయి గారి పాలనను భారతదేశ చరిత్రలో స్వర్ణయుగంగా పరిగణిస్తారు.బియ్యం, గోధుమల వంటి ముఖ్యమైన ధాన్యాల సరఫరా, ఎగుమతి వ్యవస్థలో మార్పులు ఆయన పాలనలోనే చోటుచేసుకున్నాయి.వాజపేయి గారి జయంతిని ప్రతి సంవత్సరం భారత ప్రభుత్వం మరియు బిజెపి “గుడ్ గవర్నెన్స్ డే”గా నిర్వహిస్తోంది.వాజపేయి గారు స్వయంసేవక్ సంఘ్ ప్రచారకుడిగా తన జీవితం ప్రారంభించి, ఆర్ఎస్ఎస్ నుంచి భారతీయ జనతా పార్టీలో చేరి దేశ ప్రధానిగా కావడం ఆయన అసామాన్య వ్యక్తిత్వానికి నిదర్శనం.అలాంటి గొప్ప వ్యక్తులను తీర్చిదిద్దిన ఆర్ఎస్ఎస్‌కు మనమంతా రుణపడి ఉన్నాం. వాజపేయి గారి లాంటి మహనీయులను దేశానికి అందించిన ఆర్ఎస్ఎస్, ప్రస్తుత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారిలాంటి నాయకులను కూడా తీర్చిదిద్దింది.రహదారుల నిర్మాణం ద్వారా దేశాన్ని అభివృద్ధి దిశగా పరుగులు పెట్టించిన వాజపేయి గారు ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన దార్శనిక నాయకుడు.కొందరు ఆర్ఎస్ఎస్‌పై తప్పుగా మాట్లాడుతున్నారు. కానీ ఆర్ఎస్ఎస్ భారతదేశంలో పుట్టిన, భారతదేశం కోసం పుట్టిన సంస్థ. విమర్శకుల్లా చైనా, పాకిస్థాన్ ప్రయోజనాల కోసం మాట్లాడే పార్టీ కాదు. పేదలకు ఇండ్లు కల్పించాలనే సంకల్పంతో వాజపేయి గారు వాంబే అనే పథకాన్ని ప్రారంభించారు. అప్పట్లో దత్తాత్రేయ పార్లమెంట్ సభ్యులుగా ఉండగా, ఈ పథకం కింద అనేక మంది పేదలకు ఇండ్లు నిర్మించి ఇచ్చారు. ఇప్పటికీ వారు ఆ ఇళ్లలో నివసిస్తూ లబ్ధి పొందుతున్నారు.కానీ బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచిపోయాయి.స్వాతంత్ర్య దినోత్సవం రోజున సీఎం రేవంత్ రెడ్డి అబద్ధపు వాగ్దానాలతో ప్రజలను మభ్యపెట్టారు. రూ.22,500 కోట్లు కేటాయించి ఇండ్లు నిర్మిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇండ్లు కడతామని హామీ ఇచ్చింది. కానీ 19 నెలలు గడిచినా ఇప్పటి వరకు ఇండ్లు ఇచ్చిన దాఖలాల్లేవు. నిజమైన పేదలకు ఇండ్లు ఇవ్వకుండా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు మాత్రమే డబుల్ బెడ్రూమ్ ఇండ్లు కేటాయించే ప్రయత్నం జరుగుతోంది. దీని వలన అర్హులైన పేదలు మోసపోతున్నారన్నారు..అటల్ బిహారీ వాజపేయి గారు ఆదర్శపురుషుడు. ఆయన పాలన మనకు స్ఫూర్తి, మార్గదర్శనం. బిజెపి కార్యకర్తలు మాత్రమే కాకుండా, ప్రతి పౌరుడు, ప్రతి రాజకీయ నాయకుడు కూడా ఆయన ఆశయబాటలో నడవడానికి కృషి చేయాలని నేను రామచంద్రా రావు కోరారు.

## పోలవరం కాఫర్ డ్యామ్.. రెండోసారి కొట్టుకుపోయినా ఎన్డీఎస్ఏకు కనిపించడం లేదా..?

-మొదటిపేజీ తరువాయి

తెలంగాణకు వరప్రదాయిని అయిన కాళేశ్వరం ప్రాజెక్టుకు ఒక నీతి.. పోలవరం ప్రాజెక్టుకు మరో నీతా..? అసెంబ్లీ ఎన్నికల వేళ అత్యంత అనుమానాస్పదంగా కుంగిన మేడిగడ్డ పిల్లర్లపై కేవలం 24 గంటల్లోపే ఎన్డీఎస్ఏను దించి బీఆర్ఎస్‌పై బురదజల్లిన బీజేపీ నేతలు.. కళ్లముందు రెండోసారి కొట్టుకుపోయిన పోలవరం కాఫర్ డ్యామ్‌పై ఎందుకు మౌనంగా ఉన్నారు..? ఏకంగా 10 అడుగుల వెడల్పు.. 7 నుంచి 8 అడుగుల లోతుకు కుంగిన పోలవరం కాఫర్ డ్యామ్‌ను గుట్టుచప్పుడు కాకుండా ఏపీలో యుద్ధప్రాతిపదికన రిపేర్ చేస్తుంటే.. తెలంగాణలో మాత్రం 20 నెలలు కావస్తున్నా మేడిగడ్డ బ్యారేజీ వద్ద తట్టెడు సిమెంట్‌కు దిక్కులేకపోవడానికి ప్రధాన కారణం ముఖ్యమంత్రి మూర?త్వమే అని కేటీఆర్ మండిపడ్డారు. 2020లో పోలవరం డయాఫ్రం వాల్ రెండేండ్లకే కొట్టుకుపోయినా ఇప్పటికీ ఉలుకు లేదు, పలుకూ లేదు. మరోసారి ఏపీలో పోలవరం కాఫర్ డ్యామ్ గోదావరిపాలైనా, ఇటు తెలంగాణలో ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కుప్పకూలి 8 మంది మరణించినా ఇప్పటికీ ఎన్డీఎస్ఏ అడ్రస్ లేదు. పంజాబ్‌నే తలదన్నే స్థాయిలో తెలంగాణలో వ్యవసాయ విప్లవాన్ని సృష్టించి, దేశానికే అన్నం పెట్టే స్థాయికి తెలంగాణ రైతును తీర్చిదిద్దిన కేసీఆర్‌పై కక్షతో కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్, బీజేపీ పార్టీలు సాగిస్తున్న మూకుమ్మడి కుట్రలను కాలరాస్తాం.. తెలంగాణకు జీవనాడి అయిన కాళేశ్వరం ప్రాజెక్టును కంటికి రెప్పలా కాపాడుకుంటాం అని కేటీఆర్ స్పష్టం చేశారు. జై తెలంగాణ.. జై కాళేశ్వరం.. అని కేటీఆర్ నినదించారు.

## ప్రాణనష్టం జరగకుండా ప్రజలను ముందుగానే అప్రమత్తం చేయాలి

**హైదరాబాద్:** తెలంగాణ వ్యాప్తంగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఆర్అండ్‌బీ అధికారులు అప్రమత్తంగా ఉండాలని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆదేశించారు. అధిక వర్షాలు, వరదల వల్ల దెబ్బతిన్న రోడ్లు, కల్వర్టులు, వంతెనల వివరాలపై ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, ఇతర ఉన్నతాధికారులతో మంత్రి సమీక్షించారు. వర్షాలు తగ్గుముఖం పట్టేవరకు కల్వర్టులు, లో లెవెల్ వంతెనలు, కాజ్ వేల వద్ద ఇంజినీర్లు విధిగా తరచూ క్షేత్ర స్థాయి పరిశీలన చేయాలన్నారు. ప్రాణనష్టం జరగకుండా ప్రజలను ముందుగానే అప్రమత్తం చేయాలన్నారు. అందుకు పోలీస్, విద్యుత్, రెవెన్యూ, నీటిపారుదల, పంచాయతీ రాజ్ శాఖల విభాగాలతో ఆర్ అండ్ బీ అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. ప్రజా రవాణాకు ఎక్కడా ఇబ్బంది లేకుండా తెగిన రోడ్లు, కల్వర్టులు వద్ద తాత్కాలిక పునరుద్ధరణ చర్యలు వెంటనే చేపట్టాలన్నారు. అధికారులు జిల్లా హెడ్ క్వార్టర్స్‌లోనే ఉండాలని, క్షేత్ర స్థాయి పరిస్థితులు ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాలని మంత్రి ఆదేశించారు.

# మెత్తబడుతున్న కవిత

**హైదరాబాద్ :** కొద్దిరోజులుగా భారత రాష్ట్ర సమితి శాసనమం డలి సభ్యురాలు కల్వకుంట్ల కవిత సొంత పార్టీలో కొంతమంది నాయకులపై యుద్ధం ప్రకటించారు. ఆ యుద్ధాన్ని అలాగే కొనసాగిస్తున్నారు. తన తండ్రిని దేవుడు అంటూనే.. తనను ఇబ్బంది పెడుతున్న నాయకులను దయ్యాలు అని కల్వకుంట్ల కవిత ఆరోపిస్తున్నారు. సమయం దొరికిన ప్రతి సందర్భంలోనూ తనదైన శైలిలో విమర్శలు చేస్తున్నారు. వాస్తవానికి కల్వకుంట్ల కవిత స్థానంలో మరొక నాయకుడు ఉంటే కేసీఆర్ ఇప్పటికే తన పార్టీ నుంచి బయటికి పంపించేవారు. కల్వకుంట్ల కవిత ఆయన కుమార్తె కాబట్టి నిశ్శబ్దంగా ఉంటున్నారు.కల్వకుంట్ల కవిత కూడా భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉంటూనే.. తన మానస పుత్రిక జాగృతిని బలోపేతం చేస్తున్నా రు. జాగృతి ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు చేపడుతున్నారు. గత పది సంవత్సరాలుగా జాగృతి విషయంలో అంతగా సీరియ స్ నెస్ చూపించని కవిత.. కొద్దిరోజులుగా జాగృతిని బలోపేతం చేస్తున్నారు. జిల్లాలకు కమిటీలు ఏర్పాటు చేశారు. సింగరేణి కార్మిక సంఘం నాయకులతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఒక రకంగా తెలంగాణ అప్పటి పరిస్థితులను ఆమె చూపిస్తున్నారు.భారత రాష్ట్ర సమితిలో తన తండ్రిని దేవుడు అని వ్యాఖ్యానించిన ఆమె.. కొంతమంది నాయకులను దయ్యాలు అని ఆరోపిస్తున్నారు. అంతేకాదు ఒక నాయకుడిని ఉద్దేశించి ఇటీవల లిల్లీపుట్ అని కూడా ఆరోపించారు. అయితే అటువంటి కవిత ఇప్పుడు సొంత పార్టీ లోకి వెళ్తున్నారా.. త్వరలో దానికి ముహూర్తం ఖరారయిందా.. ఈ ప్రశ్నలకు అవును అనే సమాధానం చెబుతున్నారు రాజకీయ విశ్లేషకులు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ప్రతి జిల్లాలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఒక సర్క్యులర్ విడుదల చేసింది. దీనిని వ్యతిరేకిస్తూ కలవకుండా కవిత తన సామాజిక మాధ్యమ వేదికలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ప్రశ్నిస్తూ ఎట్టి పరిస్థితుల్లోనూ ఆ తెలంగాణ తల్లి విగ్రహాలను ఆమోదించేది లేదని పేర్కొన్నారు. అదే కాదు ప్రజల మనోభావాలకు వ్యతిరేకంగా ఏర్పాటు చేస్తున్న కాంగ్రెస్ తల్లి విగ్రహాలు ఎక్కువ రోజులు నిలబడవని కవిత స్పష్టం చేశారు. వచ్చే రోజుల్లో భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీ విగ్రహాలను సకల మర్యాదలతో గాంధీభవన్ కు పంపిస్తామని కవిత ట్వీట్ చేశారు.ఈ ట్వీట్ రాజకీయ వర్గాల్లో ఆసక్తిని కలిగిస్తోంది. ఎందుకంటే భారత రాష్ట్ర సమితి తిరిగే అధికారంలోకి వస్తే అనే పదాన్ని వాడారు కాబట్టి కవిత.. తిరిగి సొంత పార్టీలోకి వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. కెసిఆర్ నుంచి గ్రీన్ సిగ్నల్ రావడం వల్లే కవిత ఆ వ్యాఖ్యలు చేశారని సమాచారం. ఇటీవల రాఖీ పండుగ సందర్భంగా కేటీఆర్ కు కవిత రాఖీ కట్టని విషయం తెలిసిందే. పైగా కేటీఆర్ భారత రాష్ట్ర సమితికి కార్య నిర్వాహక అధ్యక్షుడిగా ఉన్నారు.

## ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసమే పని చేస్తా

-మొదటిపేజీ తరువాయి

ఆయన ఉద్ఘాటించారు. ఉద్యమం సమయంలో ఎంతోమంది సర్వం కోల్పోయారని రేవంత్ రెడ్డి అన్నారు. నిజమైన ఉద్యమకారుడు ఎప్పుడూ తాను ఉద్యమకారుడినని చెప్పుకోడని ఆయన అన్నారు. అందెశ్రీ, గద్దర్ లాంటి వారు ఎలాంటి స్వార్థం లేకుండా ప్రజలకు స్ఫూర్తినివ్వాలనే సంకల్పంతో పనిచేశారని ముఖ్యమంత్రి కొనియాడారు. 2047 నాటికి తెలంగాణను మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే తన ధ్యేయమని ఆయన పునరుద్ఘాటించారు.

## అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

హైదరాబాద్

తెలంగాణలో భారీ వర్షాలు పడే అవకాశం ఉండటంతో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలిని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. వర్ష ప్రభావం ఎక్కువగా ఉన్న జిల్లాల్లో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ? బృందాలను తరలించాలని ముందుగా ఆదేశాలు జారీ చేశారు. లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, చెరువులు, రిజర్వాయర్లు, కుంటల దగ్గర ఇసుక బస్తాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలన్నారు. ప్రజల వినతులపై తక్షణమే స్పందించాలన్నారు సీఎం రేవంత్. ఇదిలా ఉంచితే, తెలంగాణలో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉంది. దీనిలో భాగంగా భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు. ఈ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశాలున్నాయి. ఇక ఆదిలాబాద్, కొమురం భీం, జగిత్యాల, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి జిల్లా, వరంగల్, ఖమ్మం, సూర్యాపేట జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేశారు. వాగులు పొంగే ప్రమాదమున్న జిల్లాల అధికారులు అప్రమ త్తంగా ఉండాలన్నారు. ముంపు ముప్పు ఉన్న లోతట్టు ప్రాంతాల్లోని కుటుంబాలను సహాయక శిబిరాలకు తరలించాలని ఆదేశించారు. “జలాశయాలను అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలి. నీటి విడుదలపై కలెక్టర్లు క్షేత్రస్థాయి సిబ్బందికి ముందస్తు సమాచారం ఇవ్వాలి. పూర్తిగా నిండిన చెరువులు, రిజర్వాయర్ల వద్ద ఇసుక బస్తాలను సిద్ధంగా ఉంచాలి. నగర, పురపాలక, గ్రామాల పారిశుద్ధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలి. వైద్యారోగ్య శాఖ అధికారులు అవసరమైన ఔషధాలు సిద్ధంగా ఉంచుకోవాలి. అవసరమైన చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి. ప్రధానంగా హైదరాబాద్‌లో ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి. జీహెచ్ఎంసీ, హైడ్రా, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖ తక్షణమే స్పందించాలి” అని సీఎం ఆదేశించారు.

## రాజగోపాల్‌రెడ్డి వ్యవహారం క్రమశిక్షణ కమిటీ చూసుకుంటుంది’

**హైదరాబాద్:** తనకు మంత్రి పదవిని ఆశజూపి ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారంటూ కాంగ్రెస్ పార్టీలోని పెద్దలపై పదే పదే విమర్శల చేస్తున్న కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి వ్యవహారం క్రమశిఓణ కమిటీకి చేరింది. ప్రధానంగా సీఎం రేవంత్‌రెడ్డి సోషల్ మీడియా జర్నలిస్టులను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలను రాజగోపాల్‌రెడ్డి ఖండించారు. సోషల్ మీడియా జర్నలిస్టులను టార్గెట్ చేసి మాట్లాడటం సీఎం రేవంత్‌కు తగదని, దీన్ని తెలంగాణ సమాజం సహించదన్నారు. ఈ విషయంపై పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ స్పందించారు. ‘ రాజగోపాల్‌రెడ్డి ఏ ఉద్దేశంతో అన్నారో తెలుసుకుంటాం. రాజగోపాల్ రెడ్డి వ్యవహారాన్ని పరిశీలించాలని క్రమశిక్షణ కమిటీకి ఆదేశించా. రాజగోపాల్ రెడ్డి వ్యవహారాన్ని క్రమశిక్షణ కమిటీ చూసుకుంటుంది’ అని స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని ఆయన పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్ల విషయం లో త్వరలోనే క్లారిటీ వస్తుందన్నారు. ఇక మార్వాడీలు గో బ్యాక్ అంటూ ఇటీవల వచ్చిన వార్తలపై మహేష్ గౌడ్ స్పందించారు. మార్వాడీలు మనలో ఒక భాగమని, వారిని వెళ్లగొట్టే హక్కు ఎవరికీ లేదన్నారు.


**మంత్రి పదవిపై ఉన్న మోజు అభివృద్ధిపై లేదు**

యాదాద్రి భువనగిరి జిల్లా: కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవిపై ఉన్న మోజు నియోజకవర్గం అభివృద్ధిపై లేదని విమర్శించారు మునుగోడు మాజీ ఎమ్మెల్యే కోసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి. ‘ 20 నెలల్లో మునుగోడులో ఒక్క శంకుస్థాపన కూడా చేయలేదు. కేసీఆర్ నాయకత్వంలో మునుగోడు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసింది మేమే. ప్రభుత్వం సహకరిస్తలేదని రాజగోపాల్ రెడ్డి అంటున్నాడు. మీ అన్న కోమటిరెడ్డి వెంకటరెడ్డిని ఒక్కసారైనా నియోజకవర్గం తీసుకొచ్చావా. మునుగోడుకు రాజగోపాల్ నేనే మంత్రి.. నేనే రాజు అని అనుకుంటున్నాడు. మంత్రులను ఎంపీలను ఎవరిని కూడా రానివ్వకుండా చేస్తున్నాడు..కలలో కూడా మంత్రి పదవి కోసం రాజగోపాల్ కలవరిస్తున్నాడు. మంత్రి పదవి పై ఉన్న మోజు ఈ ప్రాంత అభివృద్ధిపై లేదు. ప్రభుత్వంలో ఉండి ప్రభుత్వాన్నే విమర్శిస్తే నీకు నిధులు ఎవరు ఇస్తరు’ అని ప్రశ్నించారు.

## 20 నెలలు.. 20వేల కోట్లు నెలకు 1000 కోట్ల అప్పు

హైదరాబాద్

అధికారంలో ఉన్న పార్టీ అభివృద్ధి చేస్తున్నామని చెబుతుంది. ప్రతిపక్షంలో ఉన్న పార్టీ అప్పులు చేస్తున్నారని గగ్గోలు పెడుతుంది. మనదేశంలో ప్రతి రాష్ట్రంలో అధికార ప్రతిపక్షాల మధ్య నిత్యం ఇలాంటి గోల జరుగుతూనే ఉంటుంది. దీనికి తెలంగాణ రాష్ట్రం మినహాయింపు కాదు. తెలంగాణ రాష్ట్రంలో భారత రాష్ట్ర సమితి అధికారంలో ఉన్నప్పుడు అప్పులు చేసింది. ఆ అప్పుల మొత్తాన్ని తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ఖర్చు చేసినట్టు అప్పట్లో కేటీఆర్ సెలవిచ్చారు. ఆస్తుల కల్పన కోసమే తాము అప్పులు చేస్తున్నట్టు కేటీఆర్ వ్యాఖ్యానించారు. కానీ ఇప్పుడు కేటీఆర్ ప్రతిపక్ష పార్టీలోకి మారిపోవడంతో.. అకస్మాత్తుగా ఆయనకు అప్పులు అంటే ఒక బ్రహ్మ పదార్థం లాగా కనిపిస్తోంది. అప్పులు చేయకూడదని.. అప్పుల వల్ల తెలంగాణ రాష్ట్రం ఆగమవుతుందనే పిలాసఫీ ఆయన నోటి వెంట నుంచి వస్తోంది. సమయం దొరికిన ప్రతి సందర్భంలోనూ కేటీఆర్ నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం అనవసరంగా అప్పులు చేస్తుందనే మాట వినిపిస్తోంది.ఇక అప్పట్లో ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ భారత రాష్ట్ర సమితి చేసిన అప్పులపై తీవ్రస్థాయిలో అసంతృప్తి వ్యక్తం చేసింది. అనేక సందర్భాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భారత రాష్ట్ర సమితి నాయకులు చేస్తున్న అప్పులపై వ్యతిరేక స్వరం వినిపించారు. నిండు శాసనసభలో భారత రాష్ట్ర సమితి నాయకులను విమర్శించారు. అయితే నాడు అప్పును తప్పు అని చెప్పిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.. ఇప్పుడు అదే అప్పును తెలంగాణ అభివృద్ధి కోసం ఖర్చు చేస్తున్నామని చెప్పడం విశేషం.. అంతేకాదు భారత రాష్ట్ర సమితి చేసిన అప్పులను తాము తీర్చుతున్నామంటూ వివరించడం గమనార్హం. అటు భారత రాష్ట్ర సమితి కూడా కాంగ్రెస్ పార్టీ చేసిన అప్పులపై అనేక సందర్భాలలో.. వివిధ వేదికలపై విమర్శలు చేస్తోంది.తాజాగా ఓ ప్రైవేట్ న్యూస్ ఛానల్ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేసిన అప్పుల గురించి ఒక సెటైరికల్ వీడియో రూపొందించింది. ఆ వీడియోను భారత రాష్ట్ర సమితి ఐటి విభాగంలో పనిచేసే ఓ వ్యక్తి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. దానిని భారత రాష్ట్ర సమితి కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ రీ ట్వీట్ చేశారు.. కాంగ్రెస్ పార్టీ పెద్దల మీద ఒక్క మాట కూడా మాట్లాడకుండానే.. ఈ వీడియో ద్వారా తన మనసులో ఉన్న మాటను మరోసారి కేటీఆర్ బయట పెట్టారు. ,”భారత రాష్ట్ర సమితి అంత గొప్పగా తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలిస్తే.. ఉద్యోగులకు ఏరియర్స్ ఎందుకు చెల్లించలేదు.. కాంట్రాక్టర్లకు బిల్లులు ఎందుకు చెల్లించలేదు.. ఆరోగ్యశ్రీ బకాయిలు ఎందుకు అంతలా పెరిగిపోయాయి.. చివరికి ఔటర్ రింగ్ రోడ్డు ను కూడా తాకట్టు పెట్టారు కదా.. భారత రాష్ట్ర సమితి అధికారంలో ఉన్నప్పుడు ఆర్థిక క్రమశిక్షణ అంత గొప్పగా ఉంటే ఇవన్నీ ఎందుకు జరిగాయని” కాంగ్రెస్ పార్టీ నాయకులు కౌంటర్ ఇస్తున్నారు.



# ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటానికి మరో ఉద్యమాన్ని చేపట్టిన తెలంగాణ జాగృతి:

- తెలంగాణ జాగృతి నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు
- దారమోని గణేష్



సామాన్యుడు అస్త్రం ప్రతినిధి కల్వకుర్తి నియోజకవర్గం (కల్వకుర్తి ): కల్వకుర్తి పట్టణ కేంద్రంలో నిర్వహించిన స్థానిక తెలంగాణ జాగృతి కార్యాలయంలో దారమోని గణేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఆంధ్ర పాలకుల చేతిలో అట్టడుగుకు తిరుగమనం వైపు ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత మన నీళ్లు మనకు రావాలని ఎన్నో కొత్త ప్రాజెక్టులను నిర్మించి పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసిన ఘనత కేసిఆర్ ది ఆంధ్ర పాలకులు బనకచర్ల ప్రాజెక్టు నిర్మించడానికి ముందుకు వస్తే దాన్ని అడ్డుకునే సోయి కాంగ్రెస్ ప్రభుత్వానికి లేకపోవడం సిగ్గుచేటు. కల్వకుర్తి, నెట్టెంపాడు వంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను నేటికీ పూర్తిస్థాయిలో పూర్తి చేయకపోవడం రేవంత్ ప్రభుత్వానికి సాగునీటిపైన, ప్రాజెక్టుల నిర్మించాలని దానిపైన చిత్తశుద్ధి లేకపోవడం వల్ల తెలంగాణ రైతాంగం నష్టపోతుందని గణేష్ తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ జాగృతి తెలంగాణ చారిత్రక, వారసత్వ అస్తిత్వ పరిరక్షణే ధ్యేయంగా ఆవిర్భవించిన తెలంగాణ జాగృతి 18 ఏళ్లుగా అనునిత్యం ప్రజల కోణంలో, ప్రజల కోసం పని చేస్తున్నది.. ఎక్కడ సమస్య ఉంటే అక్కడికి జాగృతి చేరుకుంటుంది.. ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజల పక్షాన నిలబడుతుంది.తెలంగాణ సాంస్కృతిక, వారసత్వ ప్రతీక బతుకమ్మ పండుగను విశ్వవ్యాప్తం చేసిన ఘనత తెలంగాణ జాగృతి సొంతం. సమైక్య పాలనలో ఆదరణ కోల్పోయిన మన పండుగలు, వేడుకలను సగౌరవంగా నిలబెట్టింది.రాష్ట్ర సాధన ఉద్యమంలో సకల జనులు, సబ్బండ వర్గాలను కలుపుకొని ఊరూరా పని చేసింది.. తెలంగాణ వాదమే లేదు అని అవతలి వాళ్లు ప్రచారం చేసిన ప్రాంతాల్లోనూ సకల జనులను ఉద్యమం వైపు కదిలించడంలో జాగృతి క్రియాశీలంగా నిలబడింది. జై తెలంగాణ అని నినదించడానికి కూడా ఇష్టపడని ముఖ్యమంత్రి తెలంగాణ అస్తిత్వాన్నే చెరిపేసే అనేక కుట్రలకు తెరతీస్తున్న తరుణంలో జాగృతి ప్రజల వైపున నిలబడాల్సిన బాధ్యతను గుర్తించింది.. పోరాడి సాధించుకున్న ప్రత్యేక రాష్ట్రం ఆగం కావొద్దని అడుగులు వేస్తున్నది.. తెలంగాణ ఉద్యమ సమయంలో ఊరూరా తెలంగాణ జాగృతి ఎంత పటిష్టంగా పని చేసిందో.. ఇప్పుడు కూడా అంతే బలంగా పని చేయాలని సంకల్పించింది.. ఈక్రమంలోనే తెలంగాణ జాగృతి అనుబంధ విభాగాలతో పాటు జిల్లా అధ్యక్షులను నియమించి జాగృతిని సంస్థాగతంగా పటిష్ట పరచాలని అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నిర్ణయించారు.తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడిగా నాకు అవకాశం ఇచ్చి ప్రోత్సహించిన కవిత కి కృతజ్ఞతలు తెలిపారు. కవిత ఆదేశాల మేరకు తెలంగాణ అస్తిత్వాన్ని పరిరక్షించడంతో పాటు సమస్యలను ఎదుర్కొంటున్న ప్రజల కోసం జాగృతి పక్షాన మేము పని చేస్తాం అని గణేష్ అన్నారు.. తెలంగాణ రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో నేటికీ ఏలాంటి చర్యలు తీసుకోకపోవడంతో లోతట్టు ప్రాంతాలను పరిరక్షించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైనది .కొన్ని ప్రాంతాల్లో ముఖ్యమంత్రి పర్యటించి పూర్తిస్థాయిలో లోతట్టు ప్రాంతాలను లేకుండా చేస్తామని చెప్పి నేటికీ దానిపైన ముందుకు పోకపోవడం విడ్డూరంగా ఉంది. హైడ్రా పేరుతో ప్రతిష్టాత్మక నగరమైన హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పూర్తిగా దెబ్బతింది అయినా దిద్దుపాటి చర్యలు చేయకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది.మళ్లీ కేసీఆర్ గారు ముఖ్యమంత్రి కావాలని తెలంగాణ ప్రజలు రోడ్లపైకి వచ్చే పరిస్థితి రాష్ట్రంలో ఏర్పడింది.ఈ కార్యక్రమంలో జాగృతి నాయకులు పెరుమాళ్ళ కృష్ణ,శేఖర్,సాదిక్,జంజీర్,రమేష్, బాబా తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి తోడ్పడతాను

ఎంపీ బండి సంజయ్ కుమార్ ను కలిసిన

కమలాపూర్ పార్టీ కార్యకర్తలు





**తేదీ16/08/25 సామాన్యుడి అస్త్రం** కమలాపూర్ మండలం బచ్చుల శ్రీకాంత్ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ని హుజురాబాద్ నియోజకవర్గం కమలాపూర్ మండలం భీంపల్లి గ్రామ ముఖ్య నాయకులు మండల అధ్యక్షుడు ర్యాకం శ్రీనివాస్ ఆధ్వర్యంలో కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు మరియు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను భీంపల్లి గ్రామ అభివృద్ధి పనుల కోసం కలవగా భీంపల్లి గ్రామానికి స్వర్గ రథం మరియు ఓపెన్ జిమ్ లను 15 రోజులలో ఇస్తానని చెప్పుతూ అలాగే కమలాపూర్ మండల ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులకు సంబంధించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్ల చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మాణం మరియు వారికి బోర్ తక్షణమే ఇస్తున్నట్టు తెలిపారు. కమలాపురం మండలంలోని వివిధ గ్రామాల అభివృద్ధికి తోడ్పడుతానని ఆయా గ్రామాల అభివృద్ధి కోసం అవసరమైన నిధులను సమకూరుస్తానని కమలాపూర్ మండలానికి అండగా ఉంటానని పత్రిక ప్రకటనలో తెలిపారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు స్పష్టంగా భారతీయ జనతా పార్టీ వైపు ఉన్నారని అందరూ కలిసికట్టుగా పనిచేసి పార్టీ నీ ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. కమలాపూర్ మండలంలో అత్యధిక స్థానాల్లో సర్పంచులు ఎంపీటీసీలను ఎంపీపీ జడ్పిటిసి కైవసం చేసుకోవాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి భూపతి ప్రవీణ్ భీంపల్లి గ్రామం బూత్ అధ్యక్షులు వాసాల సత్యం సులుగూరి శ్రీనివాస్ సీనియర్ నాయకులు ఎలుగం రాజు ఎగ్గోజు శ్రీనివాస్ సముద్రాల మొగిలి ఆకినపల్లి రవీందర్ బండ సుధాకర్ బండ కొమురయ్య చింతల రంజిత్ తోట సాగర్ తోట రాంప్రసాద్ లు పాల్గొన్నారు

# గని ప్రమాదంలో మరణించిన కార్మికుల డిపెండెంట్ లకు సూటబుల్ జాబ్ ఇవ్వాలి



**సామాన్యుడి అస్త్రం గోదావరిఖని ఆగస్టు 16** యాజమాన్యం సూటబుల్ జాబ్ ఇస్తామని ఒప్పుకొని ఇవ్వక పోవడం సరైన విధానం కాదు ప్రత్యేక కేసు గా పరిగణించి సూటబుల్ జాబ్ ఇవ్వాలి. లేకుంటే ఏఐటియుసి ఆందోళన కార్యక్రమాలు చేపడతాం. గుర్తింపు సంఘం ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి వై.వి. రావు. సింగరేణి లో అకస్మాత్తుగా జరిగే గని ప్రమాదాల్లో ఎవరైనా కార్మికులు మరణిస్తే వారి కుటుంబ సభ్యుల్లో ఒకరికి సూటబుల్ జాబ్ ఇస్తామని ఒప్పుకొని రెండు సంవత్సరాలు గడిచినా ఇంత వరకు వారికి యాజమాన్యం సూటబుల్ జాబ్ ఇవ్వకుండా మానసికంగా వేదింపులకు గురి చేయడం దుర్మార్గమైన చర్య అని, వారికి వెంటనే యాజమాన్యం స్పందించి ఒప్పుకున్న ప్రకారం యాజమాన్యం సూటబుల్ జాబ్ ఇవ్వాలని గుర్తింపు సంఘం ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి వై.వి.రావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 జూలై 25 న రెండవ షిఫ్ట్ లో అడ్రియాల ఏరియా పరిధిలో ఉన్న అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్టు మైన్ లో జరిగిన ప్రమాద సంఘటన లో బూర్ల సారయ్య అనే కార్మికుడి కి ఓస్ పైపు చెస్ట్ కు తగిలి అక్కడికక్కడే మరణించడం జరిగిందని, ఆనాడు ఏఐటియుసి యూనియన్ సారయ్య కుమారుడికి సూటబుల్ జాబ్ ఇచ్చేవరకు డెడ్ బాడీ తీయమని మేనేజ్మెంట్ కు చెప్పడం జరిగిందని , అప్పటి ఏ.పి.ఏ జనరల్ మేనేజర్ వెంకటేశ్వర రావు సారయ్య కుమారుడు కి సూటబుల్ జాబ్ ఇస్తామని ఒప్పుకోవడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. ఇప్పటికీ రెండు సంవత్సరాలు గడిచినా ఈ రోజు వరకు సారయ్య కుమారుడి కి యాజమాన్యం సూటబుల్ జాబ్ ఇవ్వలేదని ఆయన ఆరోపించారు. అతనికి సూటబుల్ జాబ్ ఇవ్వలేదని తెలుసుకుని సారయ్య ఇంటికి వెళ్లి వివరాలు తెలుసుకొని యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామని వారి కుటుంబ సభ్యులకు చెప్పడం జరిగిందని ఆయన అన్నారు. యాజమాన్యం ఇప్పటికైనా స్పందించి సారయ్య కుమారునికి సూటబుల్ జాబ్ ఇవ్వాలని, లేనిపక్షంలో తర్వాత జరిగే పరిణామాలకు మేనేజ్మెంట్ పూర్తి బాధ్యత వహించాల్సి వస్తుంది అని ఆయన హెచ్చరించారు.

# గానుగుపహాడ్ చిటకోడూర్ బ్రిడ్జి లు నిర్మించాలి

జేరిపోతుల పరశురామ్



**జనగామ,ఆగస్టు 16 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక** జనగామ కలెక్టర్ కార్యాలయం ఎదురుగా గానుగుపహాడ్ చిటకోడూర్ బ్రిడ్జి సాధన సమితి అధ్యక్షుడు యాసారపు కరుణాకర్ ఆధ్వర్యం లో చేస్తున్న రిలే నిరాహార దీక్షలు 18వ రోజుకు చేరుకున్న సందర్భంగా కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షుడు జేరిపోతుల పరశురాం మాట్లాడుతూ గానుగుపహాడ్ చిటకోడూర్ బ్రిడ్జి ల వద్ద ఎన్నో ప్రమాదాలు జరుగుతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదు అని ప్రజల ప్రాణాలు పోతేనే పట్టించుకుంటాయ అని అన్నారు.కలెక్టర్ వెంటనే చొరవ తీసుకుని పనులు ప్రారంభం అయ్యే లాగ చూడాలి అని అన్నారు లేని యెడల జనగామ కలెక్టరేట్ మరియు తెలంగాణ సెక్రటేరియట్ ముట్టడి చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నాము అని అన్నారు ఈ రోజు దీక్ష లో ఎల్లబోయిన శ్రీశైలం రావుల రఘు గౌడ్,దడిగే సంపత్, కర్రె కమలాకర్ భిక్షపతి తదితరులు పాల్గొన్నారు

## గీతాశ్రమంలో శ్రీకృష్ణుని జన్మాష్టమి వేడుకలు



**జనగామ,ఆగస్టు 16 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక** జనగామ జిల్లా కేంద్రంలోని గీతాశ్రమంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు వైభవంగా జరిగాయి. అయ్యగారు రాజేష్ భార్గవ ప్రత్యేక పూజలు నిర్వహించగా, అనంతరం హరే రామ హరే కృష్ణ నామస్మరణతో భజన కార్యక్రమాన్ని ధనుంజయ్ పండిత్ దాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా చిన్నపిల్లలు శ్రీకృష్ణ వేషధారణలో తల్లిదండ్రులతో కలిసి ఆలయానికి విచ్చేసి భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. కార్యక్రమంలో భక్తులు ప్రభాకర్, బెల్లి శ్రీధర్, శ్రీనివాసులు, దశరథ, సుంచు శ్రీకాంత్, వేణు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా సరఫరా చేయడంలో కాంగ్రెస్ విఫలం

బుట్టకపు హామీలు ఇచ్చి గద్దె నెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం

కాంగ్రెస్ అంటేనే రైతులకు కష్టాలు




**సిద్దిపేట జిల్లా** గజ్వేల్ మండలం రిమ్మనుగూడ రాజీవ్ రహదారి పై బి ఆర్ఎస్ పార్టీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో రైతులకు యూరియా పంపిణీ చేయాలని, మరియు గజ్వేల్ లోని రైల్వే రేక్ పాయింట్ పునరుద్ధరించి రైతులకు యూరియా అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేస్తూ రిమ్మనగూడ రాజీవ్ రహదారిపై రైతులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నా,నిరసన కార్యక్రమం నిర్వహించారు. నిధులు నియామకాలు అంటూ రైతులకు ఎరువులు,యూరియా అందించడంలో రాష్ట్రంలో కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, సరైన సమయంలో రైతులకు యూరియా అందించడం లేదని రైతుల తో కలిసి ధర్నా నిర్వహించామని అన్నారు. రానున్న రోజుల్లో నియోజకవర్గ వ్యాప్తంగా రహదారినీ దిగ్బంధం చేసి వంటావార్పు కార్యక్రమం చేపడతామము, అలాగే రైతులకు కావలసిన యూరియా అందించే వరకు పోరాటం చేస్తామని తెలిపారు. బూటకపు మాటలతో రైతే రాజు అనే నినాదంతో కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి గద్దెనెక్కారని గడిచిన రెండు సంవత్సరాల కాలం నుండి కూడా రైతులకు సరైన ఎరువులు అందించడంలో విఫలమై రైతుల గోస పుచ్చు కుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, గజ్వేల్ నియోజకవర్గ బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, బి ఆర్ఎస్ రైతు సంఘ నాయకులు, రైతులు, నాయకులుపాల్గొన్నారు.

## యురియా కోసం రోడ్డెక్కినా రైతన్నలు

సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం రాజీవ్ రహదారి రీమ్మనగూడా వద్దా రైతుల ధర్నా

గజ్వేల్ లో రైల్వే రేక్ పాయింట్ పునరుద్దరించాలి

సకాలంలో రైతులకు యూరియా పంపిణి చెసి రైతుల భాదలు తీర్చాలి



ప్రజా పాలనా పేరు చెప్పి 6 గ్యారంటీలతో గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పట్టణచుకోవడం లేదని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కళ్యాణ్ కార్ నర్సింగరావు అన్నారు. శనివారం గజ్వేల్ పట్టణంలో రైతులు ఉదయం 4 గంటల నుండి 13 గ్రామాల రైతులు పాస్ బుక్కు లతో యూరియా కోసం లైన్ లో వర్షంలో పడిగాపులు కాస్తుంటే వ్యవసాయ అధికారి యూరియా లేదు అంటే రైతులు రోడ్ పైన నిరసన చేస్తుంటే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం లో రైతులు స్వేచ్ఛగా నిరసన చేసే హక్కు లేకుండా చేసిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం నికి రైతు బాధలు ఎక్కడ తెలుస్తుంది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత పది సంవత్సరాల నుంచి రైతులు యూరియా కోస కానీ నీటి కోస గాని రోడ్డున ఎక్కిన రోజులు లేవుఅని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎక్కడో హైదరాబాదులో ఉంటూ ప్రెస్ మీట్లకు ఫోజులిస్తూ రైతుల కోసం పట్టించుకోకుండా కుర్చీల కోసం పైసల కోసం కుమ్ములాట ఆడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం. కెసిఆర్ గజ్వేల్ పట్టణంలో యూరియా రాక్ పాయింట్ ఏర్పాటు చేసి చుట్టుపక్క జిల్లాలైన కరీంనగర్ నిజాంబాద్ ప్రాంతాలకు కూడా గజ్వేల్ నుండి యూరియా పంపించే ఆలోచన చేసిన ఘనత కెసిఆర్ కి దక్కిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెలంగాణ ప్రజాధనంతో 92 సార్లు ఢిల్లీ చెక్కలు కొట్టిన నీవు తెలంగాణ ప్రయోజనాల కోసం పోయినావా లేదా మూటలు అప్పజెప్పడానికి పోయినావా ఇకనైనా యూరియా సకాలంలో పంపిణీ చేసి రైతులకు బాధలు తీర్చాలన్నారు, లేనిపక్షంలో స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ భూస్థాపితం చేస్తామని అన్నారు

# చెరువులను తలపిస్తున్న మార్కండేయ కాలనీ వీధులు

**– నీటిలో నిలబడి నిరసన వ్యక్తం చేసిన సీపీఐ నగర కార్యదర్శి కామ్రేడ్ కనకరాజ్**



**సామాన్యుడి అస్త్రం న్యూస్ గోదావరిఖని ఆగస్టు 16** మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యానికి నిలువుటద్దంలా నిలిచిపోయిన వర్షపు నీరు పన్నుల వసూల్లో ఫస్ట్, సౌకర్యాల విషయంలో లాస్ట్ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మార్కండేయ కాలనీ వీధులన్నీ జలమయమై మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యానికి నిలువుటద్దంలా నిలిచాయని సిపిఐ నగర కార్యదర్శి కామ్రేడ్ కె. కనకరాజ్ అన్నారు. నిలిచిన నీటిలో నిలబడి నిరసన వ్యక్తం చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మార్కండేయ కాలనీ పాత 26వ డివిజన్ కొత్త 49వ డివిజన్ లోని బి సి హాస్టల్ లైన్ లో అధికంగా నీరు నిలిచిపోవడం వల్ల చెరువును తలపించే విధంగా ఉందని అట్టి వర్షపు నీరు ఇళ్లల్లోకి వెళ్లే ప్రమాదం ఉందని అన్నారు. మార్కండేయ కాలనీ వీధుల దుస్థితి పై మున్సిపల్ అధికారులకు ఎన్ని విజ్ఞప్తులు చేసినా పట్టించుకున్న పాపాన పోలేదనీ అన్నారు. వర్షపు నీరు వరదలా వచ్చి నిలవడం వల్ల ప్రజలు అనేక అవస్థలను ఎదుర్కొంటున్నారని తెలిపారు.ఇదే వీధిలో నూతనంగా నిర్మించిన పెద్ద కాలువకు సైడ్ వాల్ నిర్మించారని సైడ్ వాల్ కు రంధ్రాలు ఏర్పాటు చేయకపోవడం వల్ల సైడ్ వాల్ వద్ద వర్షపు నీరు మోకాళ్ళ లోతు నిలిచిపోయాయని అన్నారు. బీసీ హాస్టల్ లైన్ లో రోడ్డు గుంతలుగా మారు మారి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వీధి ప్రజలకు మీరు నిలిచి నిలిచిపోవడం వల్ల ఏ గుంత ఎక్కడుందో తెలియక వాహనదారులు పడిపోతున్నారని కనీస రోడ్డు సౌకర్యం కల్పించలేని దుస్థితిలో పాలకులు ,అధికారులు ఉన్నారని అన్నారు. కార్పొరేషన్ పరిధిలో లక్ష్మీ నగర్ తర్వాత అత్యధిక పన్నులు వసూలు చేస్తున్న ప్రాంతం మార్కండేయ కాలనీ అని సౌకర్యాలు మాత్రం అత్యల్పంగా ఉన్నాయని ఎద్దేవా చేశారు డివిజన్లో కనీసం వీధి దీపాలు లేవని ఏదైనా ప్రాబ్లం ఉండి లైట్ల కోసం అధికారులకు తెలియజేస్తే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. డివిజన్ లో రాత్రి సమయంలో చీకటిగా ఉండి కూడా నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. మార్కండేయ కాలనీ పరిధిలో ఉన్న అన్ని వీధులలో కనీస సౌకర్యాలు కల్పించకుండా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తే సిపిఐ ప్రజల సహకారంతో ప్రజా సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని కనక రాజ్ హెచ్చరించారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి డివిజన్ లోని సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.

# పి అర్ పి సాధనే లక్ష్యంగా అధికారుల పోరుకు సంఘీభావ మద్దతు

**సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏ ఐ టి యు సి గుర్తింపు సంఘం**



**సామాన్యుడి అస్త్రం న్యూస్ గోదావరిఖని ఆగస్టు 16** సింగరేణిలో ఉత్పత్తి లక్ష్యాలను సాధించడంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటూ కీలకంగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న అధికారులకు పర్ఫార్మెన్స్ రిలేటెడ్ పేమెంట్. ( పి ఆర్ పి) చెల్లించకపోవడం దురదృష్టకరం బాధాకరం. సహజంగానే అధికారులు అంటేనే యాజమాన్యం. యాజమాన్యానికి హక్కులు, సౌకర్యాలు కల్పించడంలో సింగరేణి సంస్థతో పాటు ప్రభుత్వం కూడా ఎలాంటి లాభాలు అయినను లేదా ఎలాంటి పేమెంట్లు అయినను వెంటనే నిర్ణయం తీసుకుంటుంది అని అనుకుంటాము. ఎందుకంటే యాజమాన్యంలో భాగస్వాములైన అధికారులు వ్యక్తిగతంగాను, కుటుంబ పరంగాను ఆర్థికపరంగాను ఆనందంగా ఉంటేనే వారి వ్యక్తిగత పని విధానం మెరుగుపరచుకొని మనస్ఫూర్తిగా ఉత్పత్తి సాధనలో దృష్టి సారించే అవకాశం ఉంటుంది. కానీ ఈ మధ్యకాలంలో ఎలాంటి పేమెంట్లు అయినను, పే స్కేల్స్ అయినను ఇవ్వడంలో యాజమాన్య ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయి. అందువల్ల అధికారులే పోరు బాట పట్టారు. అధికారులకు తిరుగుబాటు ఆలోచన వస్తే సహజంగానే సహాయ నిరాకరణ ఏర్పడుతుంది. తద్వారా నిర్దేశిత లక్ష్యాలు కావచ్చు, బొగ్గు రవాణా కావచ్చు లేదా సింగరేణి ఎదుర్కొంటున్న సమస్యలు కావచ్చు సకాలంలో సాకారానికి నోచుకోవు. ఇప్పటికే ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఈ కంపెనీ పేపర్ల పైన లాభాలు చూపిస్తూ ముందుకు వెళుతున్న పరిస్థితులు ఉన్నాయి. ఇలాంటి పరిస్థితులలో అధికారులు ఇబ్బంది పడటం సంస్థకు నష్టం. వారేమీ గొంతెమ్మ కోరికలు కోరడం లేదు. వాళ్ళు యొక్క జీత భత్యాలలో భాగమైన పి ఆర్ పి కోరితే విన్నపాన్ని మన్నించకుండా అధికారులే పోరాట రూపాలు ఎంచుకొని వేజ్ బోర్డు ఉద్యోగుల వలె ఉద్యమించటం సంస్థ దొల్లతనాన్ని తెలియజేస్తుంది. అధికారులు లేకుండా ఉద్యోగులు ఎట్టి పరిస్థితులలో కూడా నిర్దేశిత లక్ష్యాలను సాధించడం జరగదు. చాలామంది అధికారులు సమర్ధవంతంగా వారి వ్యక్తిగత జీవన విధానాన్ని కూడా లెక్కచేయకుండా సంస్థ అభివృద్ధికి తోడ్పాటును అందిస్తున్నారు. రాజకీయ జోక్యాలు, ప్రభుత్వాల పెత్తనంతో సంస్థ అడ్మినిస్ట్రేషన్ గాడి తప్పింది. ఇప్పటికే సింగరేణి సంస్థకు 40 వేల కోట్ల రూపాయలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఇంధన శాఖల ద్వారా రావలసి ఉంది. అలాగే సంస్థకు సంబంధించిన కోట్ల రూపాయలను తెలంగాణ ప్రభుత్వం మనకు ఏమాత్రం సంబంధంలేని వాటికి ఖర్చు పెడుతూ మనల్ని నిలువునా ముంచుతుంది. ఈ మధ్య పెద్దపల్లిలో రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా కొత్తగా నియామకం పొందిన ప్రభుత్వ ఉద్యోగులు, సింగరేణి ఉద్యోగులకు అపాయింట్మెంట్ ఆర్డర్లు ఇచ్చిన సందర్భంలో, వైరాలో జరిగిన జాబు మేళాకు మరియు రాజీవ్ అభయ హస్తం పేరుతొ సంస్థకు సంబంధం లేని వ్యక్తులు సివిల్ సర్వీసులో ప్రిలిమినరీ పరీక్ష పాస్ అయిన ప్రతి ఒక్కరికి లక్ష రూపాయల చొప్పున సింగరేణి కోట్లు ఖర్చు పెడుతుంది. నిజంగా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే నిరుద్యోగులను ప్రోత్సహించుటకు హైదరాబాదులో, ఢిల్లీలో ఉచితంగా ప్రభుత్వ సొమ్ముతో కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేసుకోవచ్చును. అలా కాకుండా అత్త సొమ్మును అల్లుడు దానం చేసినట్టు సింగరేణి సొమ్మును ధారా దత్తం చేయడం ఎంతవరకు సమంజసం. ఎవరికో సంబంధం లేని వ్యక్తులకు సంస్థ సొమ్మును అప్పనంగా ఇస్తూ, సంస్థ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న అధికారులకు రావలసిన( పి ఆర్ పి)విషయంలో నిర్లక్ష్యం వహించడం ఎంత మాత్రం కరెక్ట్ కాదు. తక్షణమే దీనిని సరిచేసుకొని రావలసిన పి ఆర్ పి చెల్లించాలని సింగరేణి సంస్థను డిమాండ్ చేస్తున్నాము. లేనట్లయితే సింగరేణిలో కార్మికుల సమస్యలతో పాటు అధికారుల సమస్యలను కూడా జోడించి అన్ని సంఘాలను కలుపుకొని సింగరేణిలో భారీ ఉద్యమానికి తెర తీస్తామని హెచ్చరిస్తున్నాం

# పెండింగ్లో స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి



**జనగామ,ఆగస్టు 16 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక**

**జనగామ,ఆగస్టు 16 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక**

స్కాలర్షిప్లు రాక అంధకారంలో విద్యార్థుల భవిష్యత్తు ఫీజులతో సంబంధం లేకుండా సర్టిఫికెట్లు ఇవ్వాలి ఈ నెల 22జరగబొయె ఫీజు దీక్షను జయప్రదం చేయండి ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యులు మేడబోయిన మమత పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని స్కాలర్షిప్ లతో సంబంధం లేకుండా సర్టిఫికెట్లు అందరికీ ఇవ్వాలని ఈనెల 22 జరగబోయే ఫీజు దీక్ష ను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యురాలు మేడబోయిన మమత అన్నారు..శనివారం రోజున జనగామ జిల్లా ప్రజాసంఘాల ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షుడు పొదల లవకుమార్ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యురాలు మేడబోయిన మమత హాజరై మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో గత ఆరేళ్ల నుండి పెండింగ్ ఉన్న 8 వేల కోట్లు ,స్కాలర్ షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని నిరసన కార్యక్రమం చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న 8000 కోట్ల పైగా స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని స్కాలర్షిప్ రాక రాష్ట్రంలో విద్యార్థులు ప్రైవేటు యాజమాన్యాలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఏదుర్కోంటున్నారు వడ్డీలు తెచ్చి మేం విద్యాసంస్థలను నడపలేము అని పరీక్షలు బాయ్ కాట్ చేశారు. ఇంకోపక్క విద్యార్థులు నుండి పెండింగ్ ఫీజులను బలవంతపు వసూళ్లు చేస్తున్నారు అయినా ప్రభుత్వం స్పందించడం లేదు కాంగ్రెస్ గత పాలకుల నిర్లక్ష్యంను విమర్శించి వారు అధికారంలోకి వస్తే ఫీజు రీయంబర్స్ మెంట్స్ పథకం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుని వచ్చిందని ఈ పథకాన్ని మరింత పటిష్టమైన పథకంగా రూపొందించి బకాయిలు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత బకాయిలు విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేసింది. ప్రస్తుతం రాష్ట్రంలో 13లక్షల మంది విద్యార్థులు బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు పై చదువులకు వెళ్ళాలంటే సర్టిఫికేట్స్ కోసం కాలేజీలు చుట్టూ తిరుగుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు కోన్ని కళాశాలలు కూడా ముక్కు పిండి మరి వసూళ్లు చేస్తున్నారు, ప్రభుత్వం తక్షణమే పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల చేయకుంటే ఆదుకోవాలని, లేనియెడల ఎక్కడికి అక్కడ ఎమ్మెల్యేలను అడ్డుకుంటామని హెచ్చరించడం జరుగుతుంది ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దాసగాని సుమ జిల్లా ఉపాధ్యక్షులు మామిడాలా రమేష్,భూక్యా యాకన్నా రాథోడ్ జిల్లా సహాయ కార్యదర్శి బొమ్మి శెట్టి ఆర్య జిల్లా కమిటీ సభ్యులు మనీత్ రాజ్,కృష్ణ ,స్నేహ,మానస నాయకులు నాగశ్రీ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా భారత మాజీ ప్రధాని, భారతరత్న శ్రీ అటల్ బిహారీ వాజ్పేయి గారి వర్ధంతి వేడుకలు..



భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గజ్వేల్ పట్టణ కేంద్రంలో గల భాజపా పార్టీ కార్యాలయంలో ఈరోజు భారతరత్న శ్రీ అటల్ బిహారి వాజ్పేయి గారి వర్ధంతి వేడుకలు ఘనంగా నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా బిజెపి నాయకులు వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారు ఈ దేశానికి చేసినటువంటి సేవలను గుర్తుచేసుకొని వారి అడుగుజాడల్లో నడవాలని వారి ఆశయాలను కొనసాగించాలని నినాదాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఉప్పల మధుసూదన్ గారు నియోజకవర్గ నాయకులు బండారు మహేష్ గారు కోదాడ శ్రీనివాస్ రెడ్డి పెండ్యాల శ్రీనివాస్ మర్కంటే ఏగొండ కొన్నే రాజశేఖర్ రెడ్డి భాస్కర్ రెడ్డి పవన్ కుమార్ నరసింహ సురేష్ రవి కుమార్ మహిళా మోర్చా నాయకురాలు సుమతి మమత నాయకులు ఢిల్లీ నవీన్ నరసింహ చారి కాశమైన రమేష్ నరేష్ గుప్తా సూర్యారావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..

## భారత మాజీ ప్రధాని అటల్ బీహార్ వర్ధంతి



భారత మాజీ ప్రధాని, భారతరత్న శ్రీ అటల్ బిహారీ వాజ్పేయి గారి వర్ధంతి సందర్భంగా సిద్దిపేట జిల్లా కార్యాలయంలో బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు భైరి శంకర్ ముదిరాజ్ గారితో కలిసి గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ గారు వారి చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి సిద్దిపేట జిల్లా బిజెపి సీనియర్ నాయకులు గుడ్ల జనార్ధన్ గారు మరియు కుక్కునూరుపల్లి మండల బిజెపి అధ్యక్షులు అనుముల సంపత్ రెడ్డి గారు పాల్గొన్నారు.

## కర్బుజా కాయమీద శ్రీకృష్ణుని అద్భుత రూపం

**భక్తితో చిత్రించి ఆవిష్కరించిన రామకోటి రామరాజు**

**భగవన్నామ స్మరణనే శాశ్వతం**




శ్రీకృష్ణాష్టమి సందర్భంగా శ్రీకృష్ణుని అద్భుత రూపాన్ని కర్బుజ కాయమీద అద్భుతంగా చిత్రించి ఆవిష్కరించి తనకున్న అపారమైన భక్తిని చాటుకున్నాడు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆ బాల బాలుడే నందగోపాలుడు మురిపాల ముద్దుల యశోదనందనుడన్నారు. భక్తితో ప్రతి సంవత్సరం ఎన్నో చిత్రాలను ఎన్నో రకాలుగా చిత్రించానన్నారు. భగవంతినికి మించిన సేవా మరొకటి లేదన్నారు. ఆ భగవంతుని ఆశీస్సులతో గత 30 సంవత్సరాలనుండి నానారకాలుగా చిత్రాలను రూపొందించనన్నారు. ఎన్ని కష్టాలు వచ్చినా కూడా లెక్క చేయకుండా భగవంతుని చిత్రాలు వేశానన్నారు.

## శ్రీకృష్ణ భగవాన్ ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు చేసిన

**సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లరి లక్ష్మణ్ కుమార్**





**సామాన్యుని అస్త్రం పెద్దపెల్లి జిల్లా ప్రతినిధి ఆగస్టు 16** శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా ధర్మారం మండలం నరసింగాపూర్ గ్రామంలో శ్రీ అభయ కృష్ణ నర నారాయణల దర్శించుకున్న ఎస్సీ ఎస్టీ మైనారిటీ వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ధర్మారం మండల కాంగ్రెస్ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు


# రాయికల్ గ్రామంలో నీటి సమస్య పరిష్కారం..

**విద్యార్థుల కోసం తన సొంత ఖర్చులతో వాటర్ ప్లాంట్ రిపేర్..**

**రాయికల్ శ్రీనివాసుడికి గ్రామస్తుల అభినందనలు..**

**మంచి మనసున్న మహారాజు రాయికలు శ్రీనివాస్ అని గ్రామస్తుల అభినందనల వెల్లువ..**

**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్** ఫరూఖ్ నగర్ మండలం పరిధిలో రాయికల్ గ్రామంలో గ్రామస్థులకు మరియు ఉన్నత పాఠశాల విద్యార్థుల అవసరాల కోసం ఐ సదక్ సంస్థ ఆధ్వర్యంలో గతంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్, గత మూడు నెలలుగా పని చేయకపోవడంతో ప్రజలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పలుమార్లు గ్రామ యువకులు వాట్సాప్ గ్రూప్ ద్వారా సమస్యను తెలియజేసినా, ఎవరి నుండి ఎటువంటి స్పందన లభించలేదు. ఈ నేపథ్యంలో గ్రామ యువకులు మరియు ప్రాథమిక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఈ విషయాన్ని రాయికల్ శ్రీనివాస్ కి తెలియజేస్తూ స్కూల్‌కు ఆహ్వానించారు. ఆహ్వానం మేరకు రాయికల్ శ్రీనివాస్ పాఠశాలను సందర్శించి, విద్యార్థులు మరియు గ్రామస్థులు నీటి కోసం పడుతున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా గమనించారు. గ్రామ ప్రజలు, విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు పడకూడదనే సంకల్పంతో, వెంటనే తన స్వంత ఖర్చుతో సుమారు ?70,000/- వ్యయంతో వాటర్ ప్లాంట్‌ను పూర్తిగా రిపేర్ చేయించి, మళ్లీ అందుబాటులోకి తీసుకొచ్చారు. మొన్న జరిగిన సీసీ కెమెరాల ప్రారంభోత్సవ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన షాద్‌నగర్ ఏసీపీ శ్రీ లక్ష్మీనారాయణ సీఐ విజయ్‌కుమార్ పునఃప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు.. గ్రామ ప్రజలు, విద్యార్థులు రాయికల్ శ్రీనివాస్ సేవా మనసుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆశన్న గౌడ్, మాజీ సర్పంచ్ దిద్దెల కృష్ణయ్య, మాజీ సర్పంచ్ పాండు నాయక్, మహిళా సంఘం నాయకురాలు యశోదమ్మ మరియు వాళ్ళ బృందం, ఎర్రోళ్ల యాదయ్య , మహమ్మద్ సమద్, వార్డు మెంబర్ మెకానిక్ శంకరయ్య, ఒళ్ళు శేఖర్ రెడ్డి, కుమ్మరి జంగయ్య, దారమోని వెంకటయ్య, నూకల రామచంద్రయ్య, పాండు గౌడ్, బాసుపల్లి యాదయ్య, బ్యాగరి యాదగిరి, బ్యాగరి చిన్నయ్య, మాసగళ్ల చెన్నయ్య, బంగ్లకాడి శ్రీనివాస్, గడ్డపు కృష్ణయ్య, డీజే వేణు, బాలు, ప్రశాంత్, సందీప్, అభి, కారోబర్ యాదయ్య, పాషా, బాసుపల్లి సత్యం తదితరులు పాల్గొన్నారు..



# జై బోలో గణేష్ మహారాజ్ కి జై.....

**మట్టి గణపతులను పూజిద్దాం ... పర్యావరణాన్ని కాపాడుకుందాం !!**

**- పీవోపీ విగ్రహాలతో పర్యావరణానికి ప్రమాదం.**

**- ప్రకృతి పరి'రక్షణ'కు మట్టి ప్రతిమలనే పూజించాలి**

**- జనంలో అవగాహన పెంచుతున్న ఇమ్మడి సతీష్ బిగణేష్ చేతుర్తి కి సిద్ధమవుతున్న మండపాలు ..**

**- సంప్రదాయ పద్ధతిలో నవరాత్రులు ఘనంగా నిర్వహించుకోవాలంటు న్న తెలంగాణ యువత రాష్ట్ర అధ్యక్షుడు ఇమ్మడి సతీష్ .**

**సామాన్యుడి అస్త్రం ప్రతినిధి కరీంనగర్ జిల్లా ఇన్చార్జ్ :** దేశవ్యాప్తంగా వినాయక చవితి ఉత్సవాలు మరో 10రోజుల తర్వాత ప్రారంభంకానున్నాయి. గల్లీ నుంచి ఢిల్లీ వరకు.. పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ అత్యంత సంతోషంగా నిర్వహించుకునే పండుగ 'గణేశ్ చతుర్థి', ఈ పండుగను భిన్న మత, కుల, జాతి, వర్గ ప్రజలు అత్యంత ఆనందంగా నిర్వహించుకుంటారు. 'భిన్నత్వంలో ఏకత్వం భారత వారసత్వం' అని చాటి చెప్పేలా ఈ పండుగను ప్రతీ ఒక్కరు సెలబ్రేట్ చేసుకుంటారు. కాగా, విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి ఉత్సవాలను మట్టి ప్రతిమలతో నిర్వహించుకోవాలని తెలంగాణ యువత రాష్ట్ర అధ్యక్షుడు ఇమ్మడి సతీష్ సూచిస్తున్నారు. గతంతో పోలిస్తే ప్రజల్లో ప్రస్తుతం కొంత అవగాహన




పెరిగిందని, పీవోపీ విగ్రహాలకు నో చెప్పి.. చాలా మంది మట్టి గణనాథులనే పూజిస్తున్నారని వివరిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మరి విస్తృతంగా మట్టి విగ్రహాలను పూజించడం వల్ల లాభాలను ప్రజలందరికీ చేరువయ్యేలా ప్రచారం చేయాలని అభిప్రాయపడుతున్నారు. - ఈ కార్యక్రమంలో తెలంగాణ యువత అధ్యక్షుడు ఇమ్మడి సతీష్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా మట్టి గణేష్ విగ్రహాల పంపిణీ చేస్తూ పర్యావరణాన్ని కాపాడాలి పొల్యూషన్ నీ కంట్రోల్ చేయాలి అని మన రాష్ట్రాన్ని మనం కాపాడుకొనే బాధ్యత మనదేనని . పకృతిని పర్యావరణాన్ని కాపాడి రాబోయే తరానికి ఆదర్శంగా నీలువలని అనేక రకమైన సేవా కార్యక్రమలు చేస్తున్న తెలంగాణ యువత రాష్ట్ర అధ్యక్షులు ఇమ్మడి సతీష్ తాజాగా రాష్ట్రమంతా మట్టి గణపతి పంపిణీ చేసే కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో అనేక



రకమైన రాజకీయ నాయకులు , సినిమా ఇండస్ట్రీ వాళ్లతో పాటు ప్రముఖులకు మట్టి గణపతి డొనేట్ చేస్తూ అవగాహన కల్పించాలని కోరడం జరిగింది అదే విధంగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ని మర్యాదపూర్వకంగా కలిసి మట్టి గణపతి డొనేట్ చేసి మీరు కూడా మట్టి గణపతి పూజించాలి అలాగే ఇంకో వందల మందికి మట్టి గణపతి పూజించమని చెప్పాలని కోరడం జరిగింది .

# బిఆర్ఎస్ మాజీ సర్పంచ్ ఇంటికి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**ఎమ్మెల్యే ఆశీస్సులు తీసుకున్న మాజీ అనుచరుడు చందు నాయక్**

**సుమిత్రా, చందు నాయక్ దంపతులను సన్మానించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటీ6 వార్డ్ టీచర్స్ కాలనీలో కాలనీలో సమస్యలు తెలుసుకోవడానికి వెళ్లిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ సర్పంచ్ సుమిత్ర చందు నాయక్ తన సగృహానికి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ ని ఆహ్వానించి తేనేటి విందు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ సుమిత్ర చంద్రనాయక్ దంపతులు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆశీస్సులు తీసుకోగా ఆయన ప్రత్యేకంగా ఆశీర్వదించారు. అనంతరం ఎమ్మెల్యేను చందు నాయక్ దంపతులు సన్మానించగా అదేవిధంగా ఎమ్మెల్యే సైతం వారిని సన్మానించారు. రాజకీయాలు వేరు, సాన్నిహిత్యం వేరని తన రాజకీయ అభివృద్ధికి చందు నాయక్ కూడా ఎంతో కృషి చేశారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తుచేసుకున్నారు..



## జాతీయ జెండాకు అవమానం అంటూ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న కాంగ్రెస్ అధ్యక్షుడి తీరు ...

**సోషల్ మీడియాలో వైరల్ గా మారిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు?? కొల్లూరి కిరణ్ తీరు !!**

**అధికారులు, పార్టీ నేతలు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాలి మరీ ?**

**సామాన్యుడి అస్త్రం ప్రతినిధి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ :** జాతీయ జెండాకు అవమానం అంటూ ఒక పోస్ట్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. అయితే అది ఏదో అలా అనామకుడికి సంబంధించిన పోస్ట్ కాకపోవడంతో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన మండల శాఖ అధ్యక్షుడు కొల్లూరి కిరణ్ నిన్న శుక్రవారం హుజరాబాద్ పార్టీ కార్యాలయంలో (జెండా ఆవిష్కరణ) స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వోడితల ప్రణవ్, ఇతర నాయకులందరూ జాతీయ జెండా ఎత్తిన తర్వాత దానికి వందనం(సెల్యూట్) చేస్తుండగా మండల శాఖ అధ్యక్షుడు కిరణ్ మాత్రం చేతులు కిందికి ముడుచుకొని నిలుచొని చూడడం కనీసం జెండాకు సెల్యూట్ చేయకపోవడం దీనంతటికీ కారణంగా నిలుస్తుంది. జాతీయ జెండాకు ఏ చిన్నపాటి అవమానం జరిగిన భారత రాజ్యాంగం ప్రకారం శిక్షార్హుడుగా ప్రకటించడం జరుగుతుంది. కానీ ఎంతోమంది సాక్షిగా అందరూ చూస్తుండగానే జాతీయ జెండాకు సెల్యూట్ చేయవలసిన ఒక గౌరవ ప్రదమైన (కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు) హోదాలో ఉండి జాతీయ జెండాకు సెల్యూట్ చేయకపోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తుంది. ఏది ఏమైనా జాతీయ జెండాను అవమానించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొల్లూరి కిరణ్ తీరుపై ప్రభుత్వం, అధికారులు, ఆ పార్టీ అధినాయకత్వం ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాల్సిందే మరీ!



## 2019 బ్యాచ్ మిత్రులకు వార్షికోత్సవ శుభాకాంక్షలు



**సామాన్యుడి అస్త్రం ప్రతినిధి వినయ్ ఇల్లంతకుంట మండలం** నేటితో గా ఒక సంవత్సరం విజయవంతంగా పూర్తి చేసి రెండో సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా తనుగుల సెక్షన్ నాగంపేట సతీష్ నీ శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ముమ్ముందు విద్యుత్ శాఖలో భద్రత సూచనలు పాటిస్తూ వినియోగదారులకు మంచి సేవలు అందించాలని మనసారా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజిగిరి షరీఫ్ లైన్మెన్ విజిగిరి అంజయ్య శాయంపేట అసిస్టెంట్ లైన్మెన్ ఇనుగాల రమేష్ బాబు పింగిలి రమేష్ ఆర్టిజన్లు కర్ర సమ్మిరెడ్డి రాగాల సాంబయ్య పాల్గొనడం జరిగింది.

## జనగామలోని సోషల్ వెల్ఫేర్ సమీపంలో ఉన్న హనుమాన్ టెంపుల్ లో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**జనగామ,ఆగస్టు 16 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక** జనగామ పట్టణంలోని ఆదర్శ హై స్కూల్ పాఠశాలలోని చిన్నారులతో హనుమాన్ టెంపుల్ జరుగుతున్నటువంటి శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుని వేషధారణలో ఆలయాలకు విచ్చేయగా గుడికి వచ్చిన భక్తులు వారిని చూసి ఆనందం వ్యక్తం చేశారు. చిన్నారుల కృష్ణ వేషాలు గోపికల వేషధారణ భక్తులను ఆకట్టుకున్నాయి చిన్నారులతో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్నారులు అలినా,గౌరీ నందన కృషిక నందిత, సంజన మరియు తదితరులు పాల్గొన్నారు



## జనగామలో శ్రీకృష్ణ జన్మాష్టమి ఉత్సాహం

**జనగామ,ఆగస్టు 16 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక** జనగామ జిల్లా కేంద్రంలోని పలు ఆలయాల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుని వేషధారణలో ఆలయాలకు విచ్చేయగా, గుడికి వచ్చిన భక్తులు వారిని చూసి ఆనందం వ్యక్తం చేశారు. చిన్నారుల కృష్ణ వేషాలు, గోపికల వేషధారణ భక్తులను ఆకట్టుకున్నాయి. ఆలయాల పరిసరాల్లో భక్తి గీతాలు, నామస్మరణలు మార్మోగి వేడుకలు ఆనందభరితంగా సాగాయి.



**సామాన్యుని అస్త్రం పెద్దపెల్లి జిల్లా ప్రతినిధి**


కొలుముల దామోదర్ యాదవ్ ఎన్నారై స్వచ్ఛంద సేవకుని జన్మదిన వేడుకలను పెద్దపెల్లి జిల్లా వ్యాప్తంగా పలువురు ప్రముఖులు జన్మదిన వేడుకలు నిర్వహించి కురుమల దామోదర్ యాదవ్ ఎన్నారై కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ పుట్టినరోజు సందర్భంగా ఐటీ శాఖ మంత్రి దుద్దుల శ్రీధర్ బాబు కొలుముల దామోదర్ యాదవ్ జీవిత చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించారు దామోదర్ చేసే మానవత్వ వివిధ రకాల సేవలు అభినందనీయమని కొనియాడారు, ధర్మారం మండల కేంద్రంలో భగవద్గీత పుస్తకాలు పంపిణీ, కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరిపించారు స్వాగ్రామం కొత్తూరులో ఘనంగా గ్రామస్తులు జన్మదిన వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ధర్మారం సూర్యతేజ హాస్పిటల్ డాక్టర్ ఎంబిబిఎస్ కామాని శ్రీనివాస్ ధర్మారం మాజీ ఉపసర్పంచ్ వడ్నాల శంకరయ్య, సురేందర్, వేల్పుల నాగరాజు ఆవుల మహేష్,లింగమూర్తి తాళ్ల మధుకర్ ఐలయ్య రాజేశ్వరి



## షాద్ నగర్ మున్సిపల్ పీఠాన్ని బీసీలకే ఇవ్వాలి ఇచ్చి తీరాల్సిందే

**జాతీయ బీసీ సేన జిల్లేడు చౌదరిగూడా మండల్ మహిళ అధ్యక్షురాలు ప్యాట జయ శ్రీకాంత్ డిమాండ్**

**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్** షాద్ నగర్ మున్సిపల్ పీఠాన్ని బీసీలకే ఇవ్వాలనీ జాతీయ బీసీ సేన జిల్లేడు చౌదరిగూడా మండల్ మహిళ అధ్యక్షురాలు ప్యాట జయ శ్రీకాంత్ డిమాండ్ చేశారు. షాద్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు గ్రంథాలయ సంస్థ చైర్మన్ లను ఓసీలకు ఇచ్చారనీ ఇప్పుడు మున్సిపల్ చైర్మన్ విషయంలో మాత్రం బీసీలకే అవకాశం ఇవ్వాలనీ ఆమె డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు పెద్దపీట వేస్తుందని 42% బీసీలకే రిజర్వేషన్ ప్రాథమికత ఇచ్చిందని దీని దృష్టిలో పెట్టుకొని మున్సిపల్ పీఠాన్ని సైతం బీసీలకు అప్పజెప్పాలని బడుగు బలహీన వర్గాలకు రాజకీయ సముచిత న్యాయం చేయాలని అన్నారు గతంలో రెండు సార్లు రిజర్వేషన్ జనరల్ కు వచ్చిన బీసీలకే ప్రాధాన్యత ఇచ్చిన ప్రధాన పార్టీలు ఇప్పుడు ఉన్న ప్రభుత్వం బీసీలకు 42% రిజర్వేషన్ కోసం ముందుకు వచ్చినప్పుడు కచ్చితంగా మళ్లీ బీసీలకే మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని ప్రకటించాల్సిందిగా డిమాండ్ చేస్తున్నాను అలాగే ఈ మునిసిపల్ పీఠాన్ని లేడీస్ కోటా కింద కేటాయించాల్సిందిగా డిమాండ్ చేస్తున్నాను ఎందుకంటే మునుపెన్నడు మన షాద్ నగర్ మునిసిపాలిటీ పీఠం మహిళలకు కేటాయించడం జరగలేదు ఇప్పుడు ఈ 42% బీసీ బిల్లు అమలు వల్ల నైనా మహిళలకు రాజకీయపరంగా పెద్దపీట వేయటం ఎంతైనా అవసరం అని అన్నారు..



# అత్యంత వైభవోపేతంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు

**జనగామ,ఆగస్టు 16 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక** విశ్వహిందూ పరిషత్ షష్ట్యాబ్ది స్థాపన దివస్ మోహనకృష్ణభార్గవ అలరించిన వేషధారణలు నృత్యాలు, కోలాటాలు జనగామ విశ్వహిందూ పరిషత్ షష్ట్యాబ్ది స్థాపన దివస్ పురస్కరించుకొని జనగామ జిల్లా విభాగ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవస్థానంలో అత్యంత వైభవోపేతంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి, మరియు స్థాపన దివస్ వేడుకలు నిర్వహించారు చిన్నారులతో రాధా కృష్ణుల వేషధారణ పోటీలు నిర్వహించారు ఎనబై మంది చిన్నారులు రాధకృష్ణుల వేషధారణలో పలువురు చిన్నారులు భగవద్గీత శ్లోకాలు, పాటలు, కీర్తనలు, కథలతో అలరించారు శోభాయమానంగా పండగవాతావరణంలో చిన్నారులందరూ కలిసి నృత్యాలు చేసారు. ప్రదర్శనలో ఆకర్షణీయంగా నిలిచిన పలువురు విజేతలకు బహుమతులు ప్రదానం చేసారు. తొమ్మిది నెలల నుండి ఏడాది లోపు పిల్లలు సైతం బాలకృష్ణుడిగా బుడిబుడి అడుగులతో ముగ్ధులను చేసారు. చిన్నారులు, యువతీ యువకులు ఉట్టి కొట్టి ఆనందకేళిలో పాల్గొని తమని తాము శ్రీకృష్ణుడి తన్మయత్వంతో మైమరచిపోయారు. అనంతరం దేవాలయ కమిటీ సభ్యులు ప్రసాద వితరణ చేపట్టారు. ఈ సందర్భంగా మోహనకృష్ణ భార్గవ మాట్లాడుతూ కృష్ణుడు జగద్గురువుగా మహత్తర గీతోపదేశం చేసి, మానవాళికి ధర్మసూత్రాలను బోధించారని, దుష్ట శిక్షణ శిష్ట రక్షణ, ధర్మసంస్థాపన కోసం అవతరించిన నారయణుడు మహాభారతాన్ని నడిపించాడని, కృష్ణుడి ఆరాధన మాత్రమే కాదు ఆయన చూపిన ధర్మమార్గంలో యువత నడవాలని, ధర్మ రక్షణ కోసం ముందు నిలవాలని అన్నారు. కృష్ణుడి జీవితమే ఆదర్శంగా పిల్లలు తప్పకుండా ప్రతీ రోజు భగవద్గీత పఠించాలని కోరారు. బాల్యం నుండి కృష్ణుడు చూపిన లీలలు, చేసిన రాక్షస సంహారాలు, కృష్ణ లీలలుగా నేటికి కీర్తింపబడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో చిన్నారులు తల్లిదండ్రులు, దేవాలయ



కమిటీ సభ్యులు, విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దల్, మాతృమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా వై.సి.పి స్టూడెంట్ వింగ్ చరణ్ రాజ్ జన్మదిన వేడుకలు


**సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక అనకాపల్లి జిల్లా పరవాడ :** వై.సి.పి పెందుర్తి నియోజకవర్గం స్టూడెంట్ వింగ్ అధ్యక్షులు చరణ్ రాజ్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సబ్బవరం మండలం నేచర్ నెస్ట్ రిసార్ట్స్ లో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో నియోజకవర్గానికి చెందిన పార్టీ నాయకులు, నేతలు పాల్గొని చరణ్ రాజ్‌కు దుశాలువాతో సత్కారం చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్ నాయకుల సమక్షంలో కేక్ కట్ చేసి, చరణ్ రాజ్ భవిష్యత్తు రాజకీయ ప్రస్థానం మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అదీప్ రాజ్ మాట్లాడుతూ చరణ్ రాజ్ ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని తను ఎంచుకున్న రాజకీయ జీవితంలో మరెన్నో పదవులు పొంది ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. అలాగే వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీకి యువత భుజాన బలమని, విద్యార్థి విభాగం పార్టీ విజయాల్లో కీలకపాత్ర పోషిస్తుందని అన్నారు. పార్టీ సిద్ధాంతాలను యువతలో విస్తృతంగా చేర్చే విధంగా చరణ్ రాజ్ కృషి



ప్రశంసనీయమని పేర్కొన్నారు. అలాగే పేద విద్యార్థులకు సహాయం చేయడంలో, సమాజ సేవలో చరణ్ రాజ్ ముందుండి వ్యవహరిస్తున్నారని ఆయన కొనియాడారు. భవిష్యత్తులో యువత సమస్యల పరిష్కారానికి చరణ్ రాజ్ వంటి నాయకులు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో వైసిపి నాయకులు గండి రవికుమార్, అనకాపల్లి జిల్లా స్టూడెంట్ విభాగం అధ్యక్షులు బొడ్డేపల్లి హేమంత్, ఐడి బాబు, పరవాడ మండల వైస్ ఎంపీపీ బూస అప్పలరాజు, గొర్లివాన్నిపాలెం సర్పంచ్ గొర్లి గోపి అమ్మలు, పైల రాధ కృష్ణ, వై.సి.పి ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్ , వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పైలా శ్రీనివాసరావు

**సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక అనకాపల్లి జిల్లా పరవాడ :** పరవాడ మండలం నాయుడుపాలెం పంచాయతీ గొల్లపేట గ్రామంలో ఉన్న శ్రీకృష్ణ దేవాలయంలో జరిగిన కృష్ణాష్టమి వేడుకల్లో ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పైలా శ్రీనివాసరావు పాల్గొని స్వామి వారికి పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా అదీప్ రాజ్ మాట్లాడుతూ శ్రీ కృష్ణ జన్మాష్టమి పర్వదినం సందర్భంగా ఇక్కడికి రావడం చాలా సంతోషంగా ఉందని, ముందుగా ప్రజలందరికీ కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలియజేశారు . ఆ శ్రీకృష్ణ భగవానుడు ప్రతి కుటుంబాన్ని ఆనందంతో, ఆరోగ్యంతో, ఐశ్వర్యంతో ఆశీర్వదించాలని మనసారా కోరుకుంటున్నామన్నారు. గీతాసారంతో జీవితసారం చెప్పిన శ్రీకృష్ణ పరమాత్ముడిని స్మరించుకోవడం అంటే మన కర్తవ్యాన్ని మనం గుర్తుచేసుకుని ముందుకు సాగడమేనన్నారు . ఏ విషయంలో అయినా మనకు స్ఫూర్తినిచ్చే శ్రీ కృష్ణ తత్వాన్ని సరిగ్గా అర్థం చేసుకుంటే ప్రతి అంశంలో మనం విజయం సాధించవచ్చున్నారు.



కృష్ణాష్టమి సందర్భంగా ఆ నీలమేఘశ్యాముని కృపా, కటాక్షం, ఈ ప్రాంత ప్రజలందరికీ సదా ఉండాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో నాయుడుపాలెం సర్పంచ్ కూండ్రపు వరలక్ష్మి సీతారామయ్య , మండల పార్టీ అధ్యక్షులు కోన రామారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు, వై.సి.పి నాయకులు పైల అప్పుల నాయుడు, పెందుర్తి నియోజకవర్గ బూత్ కమిటీ కన్వీనర్ వెన్నెల సన్యాసిరావు, 11 వార్డు మెంబర్ సారిపల్లి సోము నాయుడు, సారిపల్లి నేస్తాలు, ముత్యాల నాయుడు మాస్టారు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ముఖ్య నేతలతో మంత్రులు సమావేశం

**హైదరాబాద్:** ఈ సమావేశంలో పాల్గొన్న అజారుద్దీన్, కార్పోరేషన్ చైర్మన్ లు అనిల్ ఈరవర్తి, జంగా రాఘవ రెడ్డి,రాయల్ నాగేశ్వర రావు,గుత్తా అమిత్ రెడ్డి, కార్పొరేటర్ సి ఎన్ రెడ్డి , బూత్ ఇన్చార్జి లు, ఇతర ముఖ్య నేతలు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.జూబ్లీహిల్స్ లో ఎమ్మెల్యే అకాల మరణంతో ఉప ఎన్నిక అనివార్య కారణాల వల్ల వచ్చింది.జూబ్లీహిల్స్ లో చాలా సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న పనులు పూర్తి చేయాలిగతంలో ఈ నియోజకవర్గం నిర్లక్ష్యానికి గురైంది.అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వండి ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి.కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచిందిఅధికారంలో ఉన్న పార్టీగా జూబ్లీహిల్స్ గెలిస్తే అభివృద్ధి సాధ్యం అవుతుంది ప్రజా పాలన ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి.ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందికొత్త రేషన్ కార్డులు అందిస్తున్నాం. ఎన్నిక వచ్చిందని జూబ్లీహిల్స్ కే రేషన్ కార్డులు పరిమితం కాలేదు.. రాష్ట్రం మొత్తం రేషన్ కార్డులు అందిస్తున్నాంసన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం.. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నాం.హైదరాబాద్ లో రోడ్లు, డ్రైనేజీ,శానిటేషన్ వ్యవస్థ అభివృద్ధి చేస్తున్నాంహైదరాబాద్ ను ప్రపంచ పటంలో నిలిపే విధంగా అభివృద్ధి చేస్తున్నాం.గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం లో కృష్ణా, గోదావరి జలాలు తప్ప అదనంగా ఒక చుక్క నీరు కూడా తేలేదుహైదరాబాద్ మౌలిక సదుపాయాలు



కల్పించడం లో గత ప్రభుత్వం విఫలం అయింది.నడుస్తున్న బండి కి మరింత మద్దతు ఇచ్చి ..హైదరాబాద్ అభివృద్ధి మరింత జరగాలి నగరంలో ఎక్కడ చూసినా జూబ్లీహిల్స్ గెలుస్తుంది అని వినబడాలి.హైదరాబాద్ మరింత అభివృద్ధి జరగాలంటే ప్రభుత్వానికి మీ ఆశీర్వాదం ఉండాలి ఈ ఉప ఎన్నిక జూబ్లీహిల్స్ సమస్యల పరిష్కారానికి ఉపయోగించుకోవాలి. జూబ్లీహిల్స్ రూపు రేఖలు మార్చుకోవాలిఎక్కడికి వెళ్లినా జూబ్లీహిల్స్ కాంగ్రెస్ గెలుస్తుంది అనే మాట తీసుకోవాలి.


## వెంకన్న దీవెనలు వెన్నంటి ఉండాలి..

**ఆలయ అభివృద్ధికి మాజీ జడ్పిటిసి సాయి కృష్ణ సాయం..**

**రూ.1,00,111 విరాళం అందజేత**

**మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు అభినందన..**

**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్** వెంకన్న దీవెనలు అందరి పైన ఉండాలని, ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికతతో ముందుకు నడిచి ఆలయాల అభివృద్ధికి సహకరించాలని మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు పిలుపునిచ్చారు. ఫరూక్ నగర్ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కోసం మాజీ జెడ్పిటిసి సాయికృష్ణ రూ. 1,00,111 విరాళంగా అందించారు. ఈ మొత్తాన్ని మాజీ ఎమ్మెల్యే కు అందించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయాభివృద్ధికి తమ సహకారాన్ని అందిస్తున్న దాతలకు అభినందనలు తెలిపారు. మాజీ జడ్పిటిసి సాయికృష్ణ మాట్లాడుతూ ఒకప్పుడు అభివృద్ధి లేక వెలవెల బోయిన ఈ ఆలయాన్ని మాజీ ఎమ్మెల్యే అభివృద్ధి చేశారని పేర్కొన్నారు. ఈ ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయడానికి తన వంతు సహకారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. చల్లా వెంకటేశ్వర్ రెడ్డి, ఒగ్గు కిషోర్, సాయిశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..



## పెద్దముషిడివాడలో కొండపోరంబోకు స్థలంలో అక్రమ నిర్మాణాలు, చోద్యంచూస్తున్న రెవెన్యూ అధికారులు.



**సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక** అనకాపల్లి జిల్లా పరవాడ : పెద్దముషిడివాడలో కొండపోరంబోకు స్థలాల్లో దోచుకునేందుకు కూటమి తమ్ముళ్లు పుష్ప సినిమా తరహాలో వ్యావహారిస్తున్నారు.. అధికారి పార్టీ చేసిన అక్రమాల వల్ల ప్రతిపక్షం పార్టీ నేతల మధ్య ఆ గ్రామాల్లో చిచ్చు రేపాయి.. పెద్ద ముషిడివాడ గ్రామపంచాయతీలో కొండపోరంబోకు సర్వేనెంబర్. 406,378 ,స్థలాల్లో పెందుర్తి ఎమ్మెల్యే తన అనుచరులు జెసిబితో స్థలాన్ని చదును చేసుకొని స్వాహ చేశారు. కూటమి అధికారం వచ్చేసరికి జనసేన తమ్ముళ్లు కొండాపోరంబోకు స్థలాల్లో అక్రమగా భారీ నిర్మాణాలకు చేపట్టారు.

## బీజేపీ రంగారెడ్డి జిల్లా అర్బన్ ఉపాధ్యక్షునిగా అనిల్ గౌడ్

**సామాన్యుడి అస్త్రం, శేరిలింగంపల్లి :** బీజేపీ పార్టీ రంగారెడ్డి జిల్లా అర్బన్ ఉపాధ్యక్షునిగా మూల అనిల్ గౌడ్ నియామకం అయ్యారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి మూల అనిల్ గౌడ్ కు నియామక పత్రం విడుదల చేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన మూల అనిల్ గౌడ్ పార్టీ కోసం విశేష కృషి చేయడం వల్ల తనను జిల్లా ఉపాధ్యక్షునిగా నియమించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం మూల అనిల్ గౌడ్ మాట్లాడారు. బీజేపీ పార్టీ కోసం చేస్తున్న కృషిని గుర్తించి తనను జిల్లా ఉపాధ్యక్షునిగా నియమించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావుతో పాటు జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో బీజేపీ పార్టీ బలోపేతం కోసం విశేష కృషి చేస్తానని అనిల్ గౌడ్ తెలిపారు. రంగారెడ్డి అర్బన్ వ్యాప్తంగా బీజేపీ పటిష్టత కోసం కృషి చేస్తానన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని దీమా వ్యక్తం చేశారు. బీజేపీతోనే దేశానికి మేలు జరుగుతుందన్నారు. ప్రజల కోసం కృషి చేసే ఏకైక పార్టీ బీజేపీ అన్నారు. మిగతా పార్టీలన్నీ కుటుంబ రాజకీయాల కోసం తహతహలాడుతున్నాయన్నారు. కానీ బీజేపీ మాత్రం ప్రజలకు నిస్వార్థ సేవనె ధ్యేయంగా పని చేస్తుందని పేర్కొన్నారు. మోడీ చేస్తున్న సంస్కరణలు, పథకాలను క్షేత్ర స్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లి వివరిస్తామని పేర్కొన్నారు. మరొసారి అటు కేంద్రంలో...ఇటు తెలంగాణ లో బీజేపీ జెండా ఎగురవేసేలా కార్యకర్తలందరినీ సమన్వయం చేసుకుంటూ బీజేపీ బలోపేతం లక్ష్యంగా సాగుతానని అనిల్ గౌడ్ తెలిపారు.



## కూకట్ పల్లి నాలాను పరిశీలించిన ఎమ్మెల్యే మాధవరం

**హైదరాబాద్ :** కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నేడు ఐడిఎల్ లేక్ వే వద్ద ఉన్న నాలాను పరిశీలించారు. గత ప్రభుత్వ హాయంలో కేటీఆర్ ఔఊఆః కింద 100 కోట్ల నిధులు కేటాయించగా సున్నం చెరువు నుండి మైసమ్మ చెరువు వరకు, కామునీ చెరువు నుండి ముళ్లకత్వ చెరువు వరకు, రంగదాముని చెరువు వరకు నాలా వాల్ నిర్మాణం కొరకు నిధులు కేటాయించిన పనులు ప్రారంభించకుండా అధికారులు మొద్దు నిద్రలో ఉన్నారని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక కార్పొరేటర్లు ఇరిగేషన్, మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన స్పందించకపోవడం బాధాకరమని అన్నారు. హైడ్రా అధికారులు కూల్చిపోవడం తప్ప ఆపై వచ్చే సమస్యలకు పరిష్కారం చూపడం లేదని వాపోయారు.. గత ప్రభుత్వంలో కట్టిన రిటర్నింగ్ వాల్స్ వల్లనే ఇప్పుడు సేఫ్ జోన్ లో ఉన్నామని లేకపోతే ఇంకా అనర్థాలు ఎక్కువగా ఉండేవని అన్నారు. వర్షాలు వచ్చినప్పుడు హడావుడి చేసే అధికారులు కాస్త ముందుచూపుతో స్థానిక ప్రజా ప్రతినిధులతో చర్చించి సమస్యలు రాకుండా చూస్తే ఇలాంటి పరిస్థితి ఉండదని తెలిపారు.

## మానవాళికి శ్రీకృష్ణతత్వం మార్గదర్శకం డాక్టర్ కెవి రమణ చారి

**హైదరాబాద్ :** పరమాత్మగా కీర్తింపబడే శ్రీకృష్ణుడు మూర్తి అని శ్రీకృష్ణుడు మానవాళికి భవద్గీతను ప్రసాదించిన ప్రేమ మూర్తి అని శ్రీకృష్ణతత్వం అందరికీ మార్గదర్శకం అని తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కె.వి రమణ చారి అన్నారు త్రిమూర్తుల గౌరీ శంకరు కుటుంబీకులు నెలకొల్పిన చిక్కడపల్లి శ్రీకృష్ణ మందిరంలో మూడు రోజుల శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను డాక్టర్ కె.వి రమణాచారి ముఖ్యఅతిథిగా హాజరై లాంచనంగా సాంప్రదాయబద్ధంగా ప్రారంభించారు



## ఓటీటీలో సంచలనం సృష్టిస్తోన్న అనిల్ గీలా మోతెవరి లవ్ స్టోరీ

భారతదేశంలో అతిపెద్ద స్వదేశీ వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్‌గా %జుజు%5 దూసుకుపోతోంది. బ్లాక్‌బస్టర్ ఒరిజినల్ సిరీస్‌లను, సూపర్‌హిట్ సినిమాలను అన్ని భాషల్లో అందిస్తూ ఆడియెన్స్‌ను ఆకట్టుకుంటోంది. సౌత్, నార్త్ మార్కెట్లలో %జుజు%5 ప్రస్తుతం దుమ్మురేపేస్తోంది. ఇక %జుజు%5 నిరంతరం ప్రాంతీయ భాషల్లో, ప్రాంతీయ కంటెంట్‌కు ప్రాధాన్యత ఇస్తూ.. తెలుగు, తమిళం, కన్నడ, మరాఠీ, గుజరాతీ, బంగ్లా, ఒడియా, భోజ్‌పురి, పంజాబీలలో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ ఉంది. ఈ క్రమంలోనే జీ5 తెలుగు ఇటీవల 'మోతెవరి లవ్ స్టోరీ' అంటూ ఓ అందమైన గ్రామీణ ప్రేమ కథను ఆడియెన్స్‌కు అందించింది. అనిల్ గీలా, వర్షిణిన ప్రధాన పాత్రల్లో తెరకెక్కించిన ఈ సిరీస్ ఆగస్ట్ 8న ప్రీమియర్ అయి.. అద్భుతమైన స్పందనను దక్కించుకుంది. కేవలం మూడు రోజుల్లోనే 4 లక్షలకు పైగా వ్యూయర్స్ ఈ సిరీస్‌ను వీక్షించారు. దీంతో రీజనల్ కంటెంట్ విభాగంలో 'మోతెవరి లవ్ స్టోరీ' సరి కొత్త బెంచ్ మార్క్‌ను సెట్ చేసినట్టు అయింది. ఈ కంటెంట్‌ను మరింత అందుబాటులోకి తీసుకురావడానికి జీ5 తెలుగు ఇప్పుడు 99కి ప్రత్యేక నెలవారీ సబ్‌స్క్రిప్షన్ ప్లాన్‌ను ప్రవేశపెట్టింది. ఈ ప్లాన్‌తో వీక్షకులు డాల్బీ అట్మాస్ ఆడియోతో నాణ్యతలో తెలుగు కంటెంట్‌ను 30 రోజుల పాటు ఆస్వాదించవచ్చు, ఈ ప్లాన్ ప్రకారం గరిష్టంగా రెండు పరికరాల్లో యాక్సెస్ చేసుకోవచ్చు. ప్రాంతీయ వినోదం పట్ల తన నిబద్ధతను విస్తరించుకుంటూ హిందీంపంజాబీంభోజ్‌పురి, తమిళం, కన్నడ, మలయాళం, మరాఠీంగుజరాతీ, బంగ్లాంఒడియాతో సహా ఇతర భాషలకు కూడా ఇలాంటి ?99 నెలవారీ ప్లాన్‌లను ప్రవేశపెట్టింది.




## సోషల్ మీడియాను షేక్ చేస్తున్న నికితా దత్త..

## రశ్మిక మూవీలో నోరా, మలైకా




నేషనల్ క్రష్ రశ్మిక మందన్న బాలీవుడ్‌లో ఫుల్ స్వాగ్‌తో రచ్చ చేస్తోంది. ప్రెజెంట్ అక్కడంతా అమ్మడి హవానే కనిపిస్తోంది. క్రేజీ ప్రాజెక్టులను చేతిలో పెట్టుకున్న ఈ చిన్నది .. ప్రస్తుతం తమా సినిమాలో నటిస్తోంది. ఆయుష్మాన్ ఖురానా హీరోగా చేస్తున్నాడు. బీటౌన్ లో సెన్సేషన్ క్రియేట్ చేసిన 'స్త్రీ యూనివర్స్'లో భాగంగా వస్తున్న ఈ సినిమా చుట్టూ మంచి బజ్ నడుస్తోంది. తాజాగా ఈ సినిమా గురించి ఓ ఇంట్రెస్టింగ్ న్యూస్ బయటకు వచ్చింది. రశ్మిక కీ రోల్ చేస్తుండటంతో ఇప్పటికే ఈ సినిమాపై అంచనాలు ఓ రేంజ్ లో ఉన్నాయి. అయితే ఇప్పుడు ఇందులో మరో ఇద్దరు ముద్దుగుమ్మలు కూడా పాలుపంచుకోబోతున్నట్టుగా తెలుస్తోంది. బీ టౌన్ ఇంటర్నల్ సోర్స్ ప్రకారం ... ఈ చిత్రంలో మలైకా అరోరా నోరా ఫతేహి స్పెషల్ డాన్స్ నంబర్లలో మెరవనున్నట్టుగా తెలుస్తోంది. 'తమా' సినిమాలో మలైకా, నోరా ఇద్దరూ రెండు ఎనర్జిటిక్ డాన్స్ నంబర్లలో కనిపించనున్నారట. మలైకాతో కొన్ని నెలల క్రితం హై-వోల్టేజ్ సాంగ్ షూట్ చేయగా.., నోరా ఈ వారంలో తన సాంగ్‌ని కంప్లీట్ చేసిందని తెలుస్తోంది. మలైకా సాంగ్ సినిమాలో కీలక సన్నివేశంలో వస్తుందని, నోరా సాంగ్ మూవీ ఎండ్‌లో ప్రమోషనల్ ట్రాక్‌గా ఉంటుందని అంటున్నారు. ఈ సినిమా ఈ దీపావళి సీజన్‌లో రిలీజ్ కానుంది.'తమా'లో రష్మిక క్యారెక్టర్ గురించి ఇంకా సస్పెన్స్ కొనసాగుతోంది. 'స్త్రీ యూనివర్స్' ఫ్యాన్స్‌కి ఈ మూవీ మరో బ్లాక్‌బస్టర్ ట్రీట్ ఇవ్వనుందని అంటున్నారు. ఇదిలా ఉంటే రశ్మిక నటించిన 'పుష్ప ది రైజ్' లో సమంత, 'పుష్ప ది రూల్' లో శ్రీలీల స్పెషల్ సాంగ్స్ తో ఊపేశారు. తమ గ్లామర్ తో పాన్ ఇండియాను షేక్ చేశారు బ్యూటీస్. ఇప్పుడు రశ్మిక నటిస్తున్న 'తమా' మూవీ లో ఈ హాట్ బ్యూటీలు చేస్తున్న పాటలు ట్రెండ్ అవుతుందని అప్పుడే లెక్కలు వేసుకుంటున్నారు. చూడాలి మరి ఏం జరుగుతుందో!




### బాక్సాఫీస్ వద్ద రికార్డ్స్ తిరగరాసిన కూలీ..

## రజినీ వసూళ్ల సునామీ..

సూపర్ స్టార్ రజినీకాంత్ ప్రధాన పాత్రలో డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ తెరకెక్కించిన సినిమా కూలీ. భారీ అంచనాల మధ్య ఆగస్ట్ 14న విడుదలైన ఈ సినిమాకు మొదటి నుంచి పాజిటివ్ రెస్పాన్స్ వస్తుంది. మాస్ యాక్షన్ డ్రామాగా వచ్చిన ఈ చిత్రంలో అక్కినేని నాగార్జున విలన్ పాత్రలో నటించగా.. అమీర్ ఖాన్, ఉపేంద్ర, శ్రుతి హాసన్ కీలకపాత్రలు పోషించారు. ఇక ఈ చిత్రానికి మరో హైలెట్ అనిరుధ్ మ్యూజిక్. ఎప్పటిలాగే తలైవా ఇమేజ్, క్రేజ్ కు తగినట్లుగా బీజీఎంతో దుమ్మురేపాడు. 74 ఏళ్ల వయసులోనూ కుర్ర హీరోలకు ధీటుగా ఫిట్నెస్ తో వెండితెరపై మ్యాజిక్ చేస్తున్నారు రజినీ. ఇక ఈ సినిమాకు బాక్సాఫీస్ వద్ద మంచి రెస్పాన్స్ వస్తుంది. మొదటి రోజే ఈ సినిమా రూ.100 కోట్ల క్లబ్ లో చేరింది. నివేదికల ప్రకారం ఈ సినిమా స్వాతంత్ర్య దినోత్సవం రోజున అంటే విడుదలైన రెండు రోజు రూ.53.5 కోట్లకు పైగా వసూలు రాబట్టింది. ఈ ఏడాది అత్యధిక వసూళ్లు రాబట్టిన రెండో సినిమాగా కూలీ చిత్రం నిలిచింది. కూలీ సినిమా ప్రపంచవ్యాప్తంగా రెండో రోజు రూ.86 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ కొల్లగొట్టినట్లు తెలుస్తోంది. ఇందులో ఇండియా నుంచే రూ.55 కోట్ల వరకు తెలుగు, తమిళం, హిందీ భాషల నుంచి వచ్చినట్లు తెలుస్తోంది. మొత్తానికి రెండు రోజుల్లోనే కూలీ సినిమా 200 మార్క్ క్రాస్ చేసింది. ఇదిలా ఉంటే.. శనివారం సాయంత్రం 4 గంటల సమయానికి కూలీ దేశీయ బాక్సాఫీస్ వద్ద రూ.15.9 కోట్లు సంపాదించినట్లు సమాచారం. ఇందులో పూజా హెగ్డే మోనికా అంటూ స్పెషల్ సాంగ్ తో రచ్చ చేసిన సంగతి తెలిసిందే. ఇందులో సౌబిన్ సాహిర్ డ్యాన్స్ మూమెంట్స్ ప్రేక్షకులను కట్టిపడేశాయి. ఈ సినిమాలో నాగ్ మొదటిసారి విలన్ పాత్రలో అదరగొట్టేశారు.

# విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్

**తేదీ 16/8/2025** వైరా నియోజకవర్గ విద్యుత్ శాఖ కార్యకలాపాలను ఈరోజు గౌరవ ఎమ్మెల్యే శ్రీ రామ్ దాస్ నాయక్ గారు, సంబంధిత అధికారులతో నేడు సమీక్ష జరిపారు. నియోజకవర్గంలో విద్యుత్ సరఫరా తీరుతెన్నులను, అభివృద్ధి పనులను సమీక్షించారు నియోజకవర్గంలో నూతనంగా చేపట్టవలసిన విద్యుత్ సబ్స్టేషన్ లను మరియు గ్రామాలలో కావలసిన విద్యుత్ లైన్ల ప్రతిపాదనలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో ఇళ్ళ పైనుంచి వెళుతున్న లైన్లను తొలగించుటకు కావలసిన అంచనా ప్రతిపాదనలను కూడా సమీక్షించారు. గిరిజనుల వ్యవసాయబావులకు విద్యుత్ లైన్లు వేయుటకు అటవీ శాఖ అభ్యంతరాలను పరిశీలించి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ సమావేశంలో ఖమ్మం జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్రీ ఇనుగుర్తి శ్రీనివాసాచారి, డివిజనల్ ఇంజనీర్లు, బండి శ్రీనివాసరావు, నంబూరి రామారావు , రాములు, బద్రు పవార్, మరియు సంబంధిత నియోజకవర్గ ఏడీఈలు ఏ ఇ లు.పాల్గొన్నారు.




# సింగరేణి కార్మికుల ఇళ్లపై చెట్లు మొలుస్తున్న దుస్థితి

**భయం గుప్పెట్లో కార్మిక కుటుంబాలు**

**ధనార్జనే తప్ప కార్మికుల ప్రాణాల పట్ల శ్రద్ధలేని సింగరేణి యాజమాన్యం**

**సిపిఐఎం మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు**



**మణుగూరు, ఆగస్టు 16 సామాన్యుడి అస్త్రం:** మణుగూరు సింగరేణి బొగ్గు గనులలో పనిచేస్తున్న కార్మికుల వాడల్లో ఇళ్లపై చెట్లు మొలిచి అవి ప్రాణ గండంగా మారడం ద్వారా పీవీ కాలనీలో కార్మిక కుటుంబాలు పిల్లలతో సహా అరచేతిలో భయం గుప్పెట్లో పెట్టుకొని జీవించే పరిస్థితులు ఉన్నాయని సిపిఐఎం మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం పీవీ కాలనీలో పార్టీ శాఖ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మణుగూరులోని సిరులు సిద్ధించే బొగ్గు గనులు రోజు రోజుకు దినదినాభివృద్ధిలోకి దూసుకుపోతూ ప్రతి సంవత్సరం కార్మికుల శ్రమ ద్వారా లాభాల వేటలో ఉంటుందని అన్నారు. కానీ అదే లాభాలను సృష్టించే కార్మికవాడల్లో వారికి కనీస అవసరాలను కూడా తీర్చలేని స్థితిలో సింగరేణి యాజమాన్యం ఉందని ఆయన ఆరోపించారు. పీవీ కాలనీలో కార్మికులు నివసించే ఇళ్లపై చెట్లు మొలిసి బీటలు బారుతున్నాయని, ఆయా ఇళ్లల్లో కార్మికులు నివసించాలంటే కార్మిక కుటుంబాలు భయభ్రాంతులకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు సింగరేణి యాజమాన్యానికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పట్టించుకునే పరిస్థితుల్లో లేరని మండిపడ్డారు. సింగరేణి వాడల్లో వివిధ ప్రాంతాల్లో వీధి దీపాలు లేకపోవడం వలన అంధకారంలో కార్మిక కుటుంబాల ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్కడ చెత్త అక్కడే ఉండడం వలన వాటిపై దోమలు వృద్ధి చెంది కార్మిక కుటుంబాలు విష జ్వరాల బారిన పడుతున్నారని పేర్కొన్నారు. రోడ్డుకు ఇరువైపులా పిచ్చి చెట్లు మొలిసి చెత్తాచెదారంతో దర్శనమిస్తున్నాయని అన్నారు. కార్మిక వాడల్లో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం మండల కమిటీ సభ్యులు మాచారపు లక్ష్మణరావు, నైనారపు నాగేశ్వరరావు, నల్లెల విల్సన్,ముత్యాల సుమన్,చీమల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి రవాణా చేస్తున్న నలుగురి పై కేసు నమోదు:

**- సర్కిల్ ఇన్స్పెక్టర్ వి.జానకిరామ్ రెడ్డి**

**సామాన్యుడి అస్త్రం ప్రతినిధి** కల్వకుర్తి నియోజకవర్గం (తలకొండపల్లి): రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలో ఎక్స్ రోడ్ సమీపంలో వాహనాల తనిఖీ చేపట్టారు అదేవిధంగా గంజాయి తీసుకెళ్తున్నారన్న సమాచారం అందడంతో తలకొండపల్లి ఎస్సై కానిస్టేబుల్ తో కలిసి ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి పట్టుకున్నారు.ఆమనగల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వి. జానకిరామ్ రెడ్డి తెలిపిన వివరాలు ప్రకారం శుక్రవారం తలకొండపల్లి ఎక్స్ రోడ్ దగ్గర తలకొండపల్లి ఎస్సై కె.శేఖర్, వారి సిబ్బంది వాహనాలు తనిఖీ చేయుచుండగా ఒక స్విఫ్ట్ కారు కడ్తాల్ వైపు నుండి తలకొండపల్లి ఎక్స్ రోడ్ వైపు వస్తుండగా అట్టి స్విఫ్ట్ కారును పోలీసులు ఆపుతుండగా కారులో ఉన్న ఇద్దరు వ్యక్తులు కారు ఆపి పారిపోతుండగా పోలీసులు పట్టుకొని చెక్ చేయగా ఒక పార్సెల్ కవర్ అనుమానాస్పదంగా కనిపించింది. దాంతో పోలీసులు దాన్ని కట్ చేసి చూడగా అందులో నుంచి ఘాటైన వాసన కాగిన గంజాయి ఉంది. వెంటనే ఇద్దరు పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి గంజాయిని, మరియు ఒక స్విఫ్ట్ కారును మరియు రెండు సెల్ ఫోన్స్ ను స్వాధీనం చేసుకొని నిందితుల గురించి తెలుసుకునగా తలకొండపల్లి గ్రామానికి చెందిన పద్మ వెంకటేష్, కట్టమళ్ల రఘువరన్ గా గుర్తించారు. తర్వాత ఈ గంజాయి మీకు ఎక్కడి నుంచి వచ్చిందని ఇద్దరినీ విచారించగా పద్మ వెంకటేష్ స్నేహితులు హైదరాబాద్ ఉప్పల్ ప్రాంతానికి చెందిన జోగు రాజు, పిల్లి ప్రణయ్ అనే నలుగురిని అదుపులోకి తీసుకొని వారి నుండి 287 గ్రాముల గంజాయి,ఒక స్విఫ్ట్ కారు, ఒక స్కూటీ మరియు మూడు సెల్ ఫోన్లు




స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి నిందితులను ఈ రోజు రిమాండ్ కు తరలించారు.కేసు లో నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్ఐ కె.శేఖర్, క్రైమ్ కానిస్టేబుల్ బి.జాషువా, కానిస్టేబుల్ శ్రీను, శ్రీనివాస్ ను సీఐ అబినందించారు.

# యాదవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు,

**సామాన్యుని అస్త్రం పెద్దపెల్లి జిల్లా ప్రతినిధి ఆగస్టు 16** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని శాంతినగర్ నందలి యాదవ చారిటబుల్ ట్రస్ట్ కేంద్ర కార్యాలయంలో శ్రీకృష్ణుని జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు శ్రీకృష్ణుని ప్రతిమకు పూలమాల సమర్పించి, పూజా కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమం ట్రస్ట్ అధ్యక్షులు మారం తిరుపతి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు మేకల మల్లేశం యాదవ్ వర్కింగ్ ప్రెసిడెంట్ సందన వేణి రాజేందర్ యాదవ్ ట్రస్ట్ గౌరవాధ్యక్షుడు తమ్ముడబోయిన ఓదెల యాదవ్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ చిలరపు పర్వతాలు యాదవ్ పాల్గొని శ్రీకృష్ణ పరమాత్ముడు ఈ లోకానికి ధర్మం మానవ నాగరికతను 5000 సంవత్సరాల క్రితమే ఈ ప్రపంచానికి తెలియ చెప్పాడని కర్మానుసారం ప్రతి ఒక్కరు దానిని అనుభవించాలని దేవుడు కూడా దానికి అతీతుడు కాదని లోకంలో ఉన్న ప్రజలు ధర్మం న్యాయం నీతితో బ్రతకాలని అప్పుడే శ్రీకృష్ణుడు బోధించిన భగవద్గీత కు ఒక పరమార్థాన్ని ఇచ్చిన వారం ఐతమని అన్నారు తర్వాత వచ్చిన ట్రస్టు సభ్యులందరికీ ప్రసాదాన్ని ప్రసాదించి కార్యక్రమాన్ని ముగించారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బత్తిని లక్ష్మణ్ యాదవ్, జిల్లా కార్యదర్శి ధారవేణి పోచం యాదవ్, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు అట్ల సాగర్ యాదవ్ మాజీ అధ్యక్షుడు మహంతా కృష్ణ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెత్తుల నాగరాజు యాదవ్, ఆసరి రాయమల్లు



యాదవ్, లింగయ్య యాదవ్, మనోజ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు,

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందచేసిన తాజా మాజీ సర్పంచ్ తిర్మల్ రెడ్డి



**మర్క్యూక్ మండల్** పాములపర్తి గ్రామ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు నిరుపేదలకు సాయంగా పేదలకు వరం అని రాష్ట కాంగ్రెస్ ప్రభుత్వం పెద ప్రజలకు ఎల్లవేళలా ఆదుకుంటుందని తాజా మాజీ సర్పంచ్ తిర్మల్ రెడ్డి అన్నారు శనివారం రోజున ఉల్లే లావణ్య యాదగిరికి చెక్కు ఇవ్వడం జరిగింది పాల్గొన్నవారు మండల్ అధ్యక్షుడు కనకయ్య గౌడ్ కొండపోచమ్మ డైరెక్టర్ మంగి కిషన్ పద్మ నర్సింలు గ్రామ అధ్యక్షుడు క్రాంతి కుమార్ ఉపాధ్యక్షుడు మలేష్ లక్ష్మణ్, నాగరాజు .స్వామి.పరశు రాం.యాదగిరి తదితరులు పాల్గొన్నారు

## ఇందిరా క్రాంతి కార్యాలయంలో మంటలు



**ఖమ్మం జిల్లా** ఏనుకూరు మండలల కేంద్రంలో ఉపాధి హామీ కార్యాలయం లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి దీనికి కారణం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో మంటలు చెలరేగాయి కార్యాలయంలోని ఉపాధి హామీ పనులు సంబంధించిన ఫైలు మొత్తం దగ్ధమయ్యాయి స్థానికుల కథనం ప్రకారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ప్రమాదం జరిగి ఉండవచ్చని కొందరు అభిప్రాయపడుతున్నారు కథ కొన్ని సంవత్సరాలుగా ఉపాధ్యాయ కార్యాలయంలో ఆ రెండు శాఖలు కార్యాలయం విధులు నిర్వహిస్తున్నాయి ఇందిరా కాంతి పథకం ఉపాధి హామీ కార్యాలయంలో కార్యక్రమాలు ఆభవన్లో నిర్వహించడం జరుగుతుంది. శనివారం మధ్యాహ్నం కార్యాలయంలో ఒక్కసారిగా మంటలు ఎగసిపడటంతో స్థానికులు సంబంధితఅధికారులు సమాచారం అందించడం జరిగింది స్థానికులు మరియు కార్యాలయ సిబ్బంది నీళ్లు పోసి మంటలను ఆర్పే ప్రయత్నం చేయడం జరిగింది ప్రమాదానికి షార్ట్ సర్క్యూటే కారణమా లేదా ఇతర ఏదైనా జరిగిందనే పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

## -ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి.

**-అత్యవసర సమయంలో బయటకు వెళ్లండి**

**-విద్యుత్ పనిముట్లకు దూరంగా ఉండండి**

**-అత్యవసర సమస్యలు ఉంటే వెంటనే తమకు సమాచారం ఇవ్వండి**

**బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు**



**వైరా నియోజకవర్గం** వైరా నియోజకవర్గ పరిధిలోని గ్రామాల ప్రజల విజ్ఞప్తి.. భారీ వర్షాలు కురుస్తుండడంతో ప్రజలందరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు గారు ఈ సందర్భంగా కోరారు.. ఏమైనా అత్యవసర సమయంలో మాత్రమే బయటకు వెళ్లాలి.. పాత ఇళ్లల్లో ఎవరైనా నివసించేవారు ఉంటే కొద్ది రోజులు తమకు తెలిసిన వారి ఇళ్లల్లో నివాసం ఉండగలరు.. కరెంటు స్తంభాలు, పనిముట్ల దగ్గరకు ఉండరాదు.. ఎక్కడైనా చెట్లు, స్తంభాలు, కరెంటు వైర్లు తెగిపడిన వెంటనే విద్యుత్, గ్రామ, పోలీసు వారికి సమాచారం ఇవ్వగలరు.. ఎక్కడైనా అధిక వర్షాలకు చెరువుల నుండి వాగులు పొంగిపోతున్నాచో వాటి పక్కన ఉన్న రోడ్ల పైకి వెళ్ళరాదు... రోడ్డుపై వాహనాలు వెళ్ళేటప్పుడు చిన్నగా జాగ్రత్తగా వెళ్ళగలరు.. అనవసరంగా ఇంటి నుండి బయటికి రావొద్దు... వర్షం కురిసినప్పుడు చెట్ల కిందికి స్తంభాల కిందకి వెళ్ళరాదు.. వెళ్లి పిడుగు పాటుకు గురికాకూడదు.. పిల్లలు యువకులు సెల్ఫీలు తీసుకోవడానికి ఈతలు కొట్టడానికి వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు..

## హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా

**- సౌత్ ఇండియా ఉపాధ్యక్షులుగా రంగు శ్యామ్ సుందర్**




**సామాన్యుడి అస్త్రం న్యూస్ గోదావరిఖని ఆగష్టు 16** గోదావరి ఖని హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా సౌత్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ గా రంగు శ్యామ్ సుందర్ నియామకం పెద్దపల్లి జిల్లా గోదావరిఖని కి చెందిన రంగు శ్యామ్ సుందర్ ఎన్నికయ్యారు. గత నాలుగు సంవత్సరాలుగా సంస్థ అభివృద్ధికి పాటుపడుతూ, మానవ హక్కుల పరిరక్షణ కోసం, హక్కుల పురోగతి కోసం పాటుపడుతున్న శ్యామ్ సుందర్ గతంలో వివిధ పదవులలో పని చేసిన సేవలను గుర్తించి హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా జాతీయ చైర్మన్ చెన్నుపాటి శ్రీకాంత్ సౌత్ ఇండియా ఉపాధ్యక్షుడిగా శ్యామ్ సుందర్ ని నియమించడం జరిగినది. ఈ పదవిలో రెండు సంవత్సరాల కాల పరిమతి కొనసాగుతారు.ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన, జాతీయ ప్రధాన కార్యదర్శి చారేంద్ర , జాతీయ ఉపాధ్యక్షుడు భేతి తిరుమల్ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తగ్దీర్, చాడ రవీంద్ర రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.